


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## మూసీకి కబ్జాల మూత

- నది గర్భంలో భారీగా నిర్మాణాలు.. నార్సింగి వద్ద ఓ బహుళ అంతస్తుల ప్రాజెక్టు
- విచారణ జరుపుతున్న హైడ్రా.. త్వరలో సర్కారుకు నివేదిక
- ఇతర ప్రాంతాల్లోనూ కబ్జాలు, ఆక్రమణలు
- నదిలో తగ్గిపోతున్న వరద ప్రవాహ సామర్థ్యం

➤ మిగతా 2వ పేజిలో..

MONDAY 29TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 182 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 29 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 182 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# స్వదేశీకి దన్ను!



### 2న ప్రతి ఒక్కరూ 'ఖాదీ' కొనండి: మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: (అక్షరంన్యూస్)

అమెరికా సుంకాల వేళ.. స్వదేశీ ఉత్పత్తులే కొనాలని ప్రధాని మోదీ మరోసారి దేశ ప్రజలకు పిలుపిచ్చారు. గాంధీ జయంతి (అక్టోబరు 2) నాడు ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేయాలని కోరారు. ఇవి దేశీయ ఉత్పత్తులని సగర్వంగా చెబుతూ.. సోషల్ మీడియాలో పోస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. దానికి 'స్థానిక ఉత్పత్తులకే ప్రాధాన్యం (వోకల్ ఫర్ లోకల్)' అనే హాస్టాగ్ జోడించాలన్నారు. ఆర్ఎసఎస్ ఆవిర్భవించి ఈ విజయదశమితో వందేళ్లవుతున్న సందర్భంగా ఆ సంస్థపై ప్రశంసలు కురిపించారు. క్రమశిక్షణ, నిస్వార్థ సేవే సంఘ్ బలమని తెలిపారు. ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమైన 'మన్ కీ బాత్' 126వ సంచికలో ప్రధాని ప్రసంగించారు. స్వాతంత్ర్యానంతరం ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు వెలవెలబోయిందని.. గత 11 ఏళ్లలో తన పాలనలో దేశమంతా ఖాదీకి ఆకర్షితమవుతోందని తెలిపారు. చేనేత, హస్తకళల రంగాల్లో కూడా గుణాత్మక మార్పులు వస్తున్నాయని చెప్పారు.

### సంఘ్ అసాధారణ ప్రయాణం..

స్వయంగా ఆర్ఎసఎస్ ప్రచారక్ అయిన మోదీ.. దసరాకు ఆర్ఎసఎస్ ఏర్పాటై నూరేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆ సంస్థను శతధా కొనియాడారు. సంఘ్ కార్యకర్తలకు 'దేశమే ఫస్ట్' అని స్పష్టంచేశారు. 'మేధో బానిసత్వం నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు 1925లో విజయదశమినాడు కేశవ్ బలిరాం హెడ్గేవార్ ఆర్ఎసఎసను నెలకొల్పారు. వందేళ్లుగా సంఘ్ జాతి సేవలో అవిశ్రాంతంగా నిమగ్నమైంది' అని తెలిపారు. ఆర్ఎసఎస్ ప్రస్తుత చీఫ్ సర్‌సంఘచాలక్ భాగవత్ నాయకత్వాన్ని ప్రధాని కొనియాడారు.

➤ మిగతా 2వ పేజిలో..

# తొమ్మిదోసారి ఆసియా కప్ విజేతగా భారత్

### తిలక్ అజేయ అర్ధ శతకం.. ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై విజయం



➤ మిగతా 2వ పేజిలో..

# రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు



హైదరాబాద్‌సెప్టెంబరు 28( అక్షరంన్యూస్) తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వాయుగుండంగా మారి శనివారం తీరం దాటింది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వరుస వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ ప్రకారం, అక్టోబరు 1న మరో అల్పపీడనం బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం ఉంది. ఇది ప్రాంతీయ వాతావరణాన్ని మరింత ప్రభావితం చేయనుంది. తెలంగాణలో వర్షాల పరిస్థితి ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణ

➤ మిగతా 2వ పేజిలో..

# అమెరికాలో కాల్పులు

న్యూఢిల్లీ సెప్టెంబరు 28 అక్షరంన్యూస్) అమెరికా లోని నార్త్ కరోలినాలో మరోసారి భయంకరమైన కాల్పుల ఘటన చోటుచేసు కుంది. ఈ దారుణ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన స్థానికంగా భయాం దోళనలను సృష్టించింది. ఈ దాడి సౌత్‌పోర్ట్ యాట్ బేసిన్ సమీపంలోని 'అమెరికన్ ఫిష్ కంపెనీ' అనే రెస్టారెంట్‌లో శనివారం




➤ మిగతా 2వ పేజిలో..

# గ్రూప్ -2 తుది ఫలితాలు వెల్లడి

2వ పేజిలో..

# న్యూయార్క్‌ను మరిపించేలా

- ఫ్యూచర్ సిటీ నిర్మాణం.. ప్రపంచం అబ్బురపడేలా చేస్తాం
- విదేశాల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడుకుందాం?
- బయటి దేశాలవారు గొప్పగా చెప్పుకొనేలా చేస్తా
- పదేళ్లలో ఫార్చ్యూన్ కంపెనీలన్నీ ఫ్యూచర్ సిటీలోనే
- రైతులకు అభ్యంతరాలుంటే మాట్లాడుకుందాం
- రియల్ ఎస్టేట్ కోసమే అంటూ నాపై విమర్శలు



- పార్టీల ఉచ్చులో పడి కోర్టులకెళ్లి నష్టపోవద్దు
- ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతికి బుల్లెట్ రైలు
- అండర్ గ్రౌండ్ విద్యుత్తు లైన్: సీఎం రేవంత్‌రెడ్డి
- ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి శంకుస్థాపన
- మూసీ పునరుజ్జీవానికి సహకరించాలి
- పేదలకు అన్యాయం జరిగే పని ఏదీ చేయను
- బతుకమ్మకుంటకు వీహెచ్ పేరు: సీఎం రేవంత్
- అంబర్‌పేటలో బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం

➤ 2వ పేజిలో..

# కృష్ణమ్మకు వరద పోటు



- భారీగా వరద ప్రవాహం,26 గేట్లు 15 అడుగులు
- ఉరకలేస్తున్న కృష్ణమ్మ,5లక్షల పైచిలుకు భారీ వరద ఉధృక్తి
- ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం..
- భారీ వర్షాలు కురుస్తుండటంతో కృష్ణమ్మ మళ్లీ పోటెత్తింది..
- సాగర్ 26 గేట్లు ఎత్తివేసి నీటిని దిగువలకు విడుదల

➤ 2వ పేజిలో..

# తొమ్మిదోసారి ఆసియా కప్ విజేతగా భారత్

**తిలక్ అజేయ అర్ధ శతకం.. ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్**

ఆసియా కప్ ఫైనల్లో అజేయ భారత్ జయభేరి మోగించింది. ఊహించిన దానికంటే ఉత్కంఠగాసాగిన టైటిల్ పోరులో తిలక్ వర్మ (69 నాటౌట్)వీరోచిత పోరాటంతో ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 41 ఏళ్ల తర్వాత చిరకాల ప్రత్యర్థులు తలపడిన టైటిల్ పోరు అసలైన క్రికెట్ మజాను అభిమానులకు అందించింది. మునివేళ్లపై నిలబెడుతూ సాగిన పోరులో భారత్. తిలక్ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. సంజూ శాంసన్ (24), శివం దూబే(33)లతో అర్ధ సెంచరీ భాగస్వామ్యాలు నెలకొల్పిన తిలక్.. రవుఫ్ వేసిన చివరి ఓవర్లో సిక్సర్‌తో విజయాన్ని ఖాయం చేశాడు. ఒకే రన్ అవసరంకాగా.. రింకూ సింగ్(4 నాటౌట్) బౌండరీ బాదడంతో తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలిచింది. లీగ్ దశ సూపర్ 4లో అలవోకగా నెగ్గిన టీమిండియాకు ఫైనల్లో పాకిస్థాన్ నుంచి గట్టిపోటీ ఎదురైంది. ఛేదనలో టోర్నీ ఆసాంతం అదరగొట్టిన అభిషేక్ శర్మ(5) ఫైనల్లో ఉసూరుమనిపించాడు. పెద్ద షాట్లతో విరుచుకుపడాలనుకున్న అభిని పాక్ పేసర్ ఫహీం స్లో డెలివరీతో బోల్తాకొట్టించాడు. ఆ కాసేపటకే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(1) లాంగాఫ్‌లో షాట్‌కు యత్నించి సల్మాన్ అఘా చేతికి దొరికాడు. దాంతో..2.3 ఓవర్లలో 10 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. సమోచితంగా ఆడాల్సిన ఓపెనర్ శుభ్‌మన్ గిల్(5 నాటౌట్) సైతం ఫహీం ఓవర్లోనే రవుఫ్ చేతికి దొరికాడు.. అయినా సరే తిలక్ వర్మ (1నాటౌట్) ఒత్తిడిలోననూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పిన సంజూ శాంసన్(24) ఔటయ్యాడు. అబ్రార్ ఓవర్లో బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా సంజూ ఆడిన బంతిని ఫఖర్ చక్కగా అందుకున్నాడు. దాంతో.. 57 పరుగుల విలువైన భాగస్వామ్యానికి తెరపడింది.

## మూసీకి కబ్జాల మూత

- నది గర్భంలో భారీగా నిర్మాణాలు.. నార్సింగి వద్ద ఓ బహుళ అంతస్తుల ప్రాజెక్టు
- విచారణ జరుపుతున్న హైడ్రా.. త్వరలో సర్కారుకు నివేదిక
- ఇతర ప్రాంతాల్లోనూ కబ్జాలు, ఆక్రమణలు
- నదిలో తగ్గిపోతున్న వరద ప్రవాహ సామర్థ్యం



హైదరాబాద్ సెప్టెంబరు 28(అక్షరంన్యూస్)

మూసీ ఉగ్ర రూపం నేపథ్యంలో ప్రభుత్వ విభాగాలు అప్రమత్తమయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్ నగరం పొడవునా క్షేత్రస్థాయిలో పరిస్థితులపై అధ్యయనానికి చేపట్టాయి. ఈ క్రమంలో 'హైదరాబాద్ విపత్తుల నిర్వహణ, ఆస్తుల సంరక్షణ సంస్థ (హైడ్రా)' కీలక విషయాన్ని గుర్తించింది. నార్సింగి ప్రాంతంలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ (ఆదిత్య బిల్డర్స్) చేపట్టిన బహుళ అంతస్తుల భవనం సెల్లార్‌లోకి భారీగా మూసీ వరద చేరిందని, చుట్టూ రిటైనింగ్ వాల్ నిర్మించినా నీరు ఆగలేదని గుర్తించింది. ఈ నేపథ్యంలో ఆ భవనం నది ఎఫ్‌టీఎల్ పరిధిలోగానీ, బఫర్ జోన్‌లోగానీ ఉందా అన్నది తేల్చేందుకు కసరత్తు మొదలు పెట్టింది. గతంలోనూ ఈ బహుళ అంతస్తుల భవనంపై ఫిర్యాదులు అందాయని అధికారవర్గాలు చెబుతున్నాయి. శనివారం ఈ భవనం నిర్మిస్తున్న ప్రాంతాన్ని కమిషనర్ రంగనాథ్, అధికారులు సందర్శించారు. డ్రోన్ ద్వారా పరిసర ప్రాంతాల్లో వరదను చిత్రీకరించారు. ఆ ప్రాంతంలో వ్యర్థాలతో నింపి, ఎత్తు పెంచినట్టు ప్రాథమికంగా గుర్తించారు. అక్కడ నది ఎంత వెడల్పు ఉండాలి? ప్రస్తుతం ఎంత ఉంది? నాడు, నేడు ప్రవాహ సామర్థ్యం ఎంత అనే అంశాలను పరిశీలిస్తున్నారు. ఆ భవనానికి హెచ్ఎండీఏ అనుమతులున్న నేపథ్యంలో.. నిబంధనల ప్రకారమే అనుమతులు ఇచ్చారా? ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌కు సంబంధించి నిరభ్యంతర పత్రం తీసుకున్నారా? ఒకవేళ సమర్పించి ఉంటే ఇచ్చిన అధికారి ఎవరు? క్షేత్రస్థాయిలో, రికార్డులను పరిశీలించే ఎన్‌ఓసీ ఇచ్చారా? అన్నది తేల్చాలని భావిస్తున్నారు. సమగ్ర పరిశీలన తర్వాత దీనిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని రంగనాథ్ వెల్లడించారు. నార్సింగి, కోకాపేట వంటి ప్రాంతాల్లో నది ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో బహుళ అంతస్తుల భవనాలు, విల్లాలు నిర్మించారు. జియాగూడ, అఫ్జల్‌గంజ్, మలక్‌పేట, అంబర్‌పేట, ఉప్పల్ వంటి ప్రాంతాల్లో పేదల ఇళ్లు ముంపునకు గురవుతుంటే.. నార్సింగి, బండ్లగూడ జాగీర్, గండిపేట, కోకాపేట తదితర ప్రాంతాల్లో విల్లాలు, బహుళ అంతస్తుల భవనాల్లోకీ నీళ్లు చేరాయి. జంట జలాశయాల్లో ఆక్రమణలూ వరద తీవ్రతకు కారణమని వాతావరణ మార్పు లు, పట్టణాల్లో వరదల నిపుణుడు బీవీ సుబ్బారావు పేర్కొన్నారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో భవన నిర్మాణాలు ఉన్నాయని.. జలాశయాల్లో వ్యర్థాలు పోసి నిర్మాణాలు చేపట్టడంతో, నీటి నిల్వ సామర్థ్యం తగ్గి నీరంతా దిగువకు వదలాల్సి వస్తోందని వివరించారు.

## కృష్ణమ్మకు వరద పోటు

నాగార్జునసాగర్: సెప్టెంబర్ 28 అక్షరంన్యూస్)ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ ఉరకలేస్తు జలకళను సంతరించుకుంది. ఆదివారం ఉదయం నుండి నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు 5 లక్షల క్యూసెక్కుల పై చిలుకు భారీ వరద ఉధృక్తి కోనసాగుతుంది. శ్రీశైలం జలాశయంకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో క్రస్ట్ గేట్లను మరియ జలవిద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 5,88,743 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ 26క్రస్ట్ గేట్లలలో 24 గేట్లను 15అడుగులు,2 గేట్లను 20 అడుగుల మేర ఎత్తి 5,45,884 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

### నాగార్జునసాగర్ డ్యామ్ సమాచారం

నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 585.80 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 299.7430 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,130 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8529 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా నీటి విడుదల లేదు,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1200 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా నీటివిడుదల కొనసాగడం లేదు. రిజర్వాయర్ నుండి వచ్చిన నీటిని వచ్చినట్లు మొత్తం 5,88,743 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం, సోమవారం రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాల ప్రభావం కనిపించే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్ వర్షాభావ వాతావరణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివారం ఉత్తరాంధ్ర, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. విపత్తుల నిర్వహణ సంస్థ నివేదిక ప్రకారం:ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో కృష్ణా, గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.గోదావరిలో ధవళేశ్వరం వద్ద కూడా మొదటి హెచ్చరిక కొనసాగుతోంది.నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు. మత్స్యకారులకు హెచ్చరిక బంగాళాఖాతంలో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్న నేపథ్యంలో, భారత వాతావరణ శాఖ మత్స్యకారులకు కీలక సూచనలను జారీ చేసింది. బుధవారం వరకు సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని హెచ్చరించింది. అలల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని కోరింది.

# న్యూయార్క్‌ను మరిపించేలా

హైదరాబాద్ సెప్టెంబరు 28 అక్షరంన్యూస్)

భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచం అబ్బురపడేలా నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. న్యూయార్క్‌ను మరిపించే నగరాన్ని కడతామన్నారు. దుబాయి, న్యూయార్క్, టోక్యో, సింగపూర్ వంటి ప్రాంతాలకు వెళ్లివచ్చి అద్భుతంగా ఉన్నాయంటూ ఇంకెన్నాళ్లు గొప్పగా చెప్పుకొంటామని ప్రశ్నించారు. మన ప్రాంతం గురించి బయటి దేశాలవారు గొప్పగా చెప్పుకొనేలా చేయాలన్నదే తన సంకల్పమని ప్రకటించారు. అందుకే భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని, ప్రపంచమంతా దీనివైపే చూసేలా చేయాలని తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రానున్న పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ సిటీలో ఉండాలన్నదే లక్ష్యమని చెప్పారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కార్యాలయానికి, గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఫ్యూచర్ సిటీని గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు ప్రజలందరి సహకారం కావాలి. చిన్న చిన్న సమస్యలేవైనా ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరిస్తాను.రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం" అని అన్నారు. వచ్చే డిసెంబరులో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ భవనాన్ని, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తామన్నారు. ప్రపంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడతానని, ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని అన్నారు. ఫ్యూచర్ సిటీపై కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటున్నారని, తనకు ఇక్కడ భూములున్నాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భూములుంటే వాటిని ఎవరైనా లాకర్‌లో పెట్టుకుని తిరుగుతారా? వాటిని దాచిపెడితే దాగేవా? అని ప్రశ్నించారు. అర్థంలేని విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. "ఆనాడు కులీ కుతుబ్‌షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన ముందుచూపు ఆలోచన వల్లే నేడు హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ, ఔటర్ రింగ్‌రోడ్డు సదుపాయాలు వచ్చాయి" అని సీఎం అన్నారు. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని, ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. సింగరేణి కార్పొరేట్ కార్యాలయ నిర్మాణానికి ఫ్యూచర్ సిటీలో పది ఎకరాలు కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబుకు సూచించారు. 2026 డిసెంబరులోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలన్నారు. మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, రాజకీయం చేయొద్దని కోరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భవిష్యత్తు అంతా ఫ్యూచర్ సిటీదేనని, ఏఐ టెక్నాలజీతో రూపుదిద్దుకోనున్న ఈ సిటీ ప్రపంచానికే తలమానికం కాబోతోందని అన్నారు.



# గ్రూప్ -2 తుది ఫలితాలు వెల్లడి

హైదరాబాద్ సెప్టెంబరు 28(అక్షరంన్యూస్)

తెలంగాణలో గ్రూప్-2 ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్త అందింది. 2022 నోటిఫికేషన్‌లో భాగంగా విడుదలైన 783 పోస్టుల తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారికంగా ప్రకటించింది. అయితే, ఒక పోస్టు మాత్రం ఖాళీగా మిగిలింది. ఫలితాల ప్రకటనతో ఎంపికైన వారి కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది.2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగిన రాత పరీక్షలకు దాదాపు 2.5 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. అనంతరం,ఈ సంవత్సరం మార్చి 11న విడుదల చేసిన జనరల్ ర్యాంకింగ్ జాబితా ఆధారంగా ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు పూర్తయ్యాయి. అభ్యర్థుల మెరిట్, ఆప్షన్లు, రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకుని తుది ఎంపిక జాబితా రూపొందించబడింది. ఈ పరీక్షల్లో గరిష్టంగా 600 మార్కుల్లో 447.08 మార్కులు సాధించినట్లు కమిషన్ ప్రకటించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్- మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి కీలక పదవులను భర్తీ చేయనున్నారు. ఎంపికైన వారికి దసరా పండుగకు ముందే నియామక పత్రాలు అందజేయాలనే లక్ష్యంతో కృషి చేస్తోంది. ఫలితాలపై కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ, "కేవలం 10 నెలల వ్యవధిలోనే తుది ఫలితాలను విడుదల చేశాం. గ్రూప్-1 కేసులు లేకపోయి ఉంటే ఫలితాలు మరింత త్వరగా వచ్చేవి" అని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా, కట్‌ఆఫ్ మార్కులు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉన్నాయని, హాల్ టికెట్ నంబర్‌తో ఫలితాలను చూడవచ్చని స్పష్టం చేశారు.

# అమెరికాలో కాల్పులు

**మొదటిపేజీ తరువాయి..** రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో జరిగింది. ప్రాథమిక నివేదికల ప్రకారం, బోటులో ఉన్న ఒక వ్యక్తి, చాలా ఇంతకుముందు ప్లాన్ చేసినట్టుగా, రెస్టారెంట్ సమీపంలోని నీటిలో బోటుతో వచ్చి ఆగాడు. ఆ వ్యక్తి ఒక్కసారిగా బోటు నుంచి నిష్ప్రభంగా, అత్యంత రౌడీగా, రెస్టారెంట్‌లో ఉన్న వారిపై తుపాకీతో కాల్పులు జరిపాడు. అనంతరం అదే బోటులో వేగంగా పరారయ్యాడు. గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి ఆందోళన కలిగించే స్థాయిలో ఉంది. ఈ ఘటనలో మొత్తం ఏడుగురిపై బుల్లెట్లు దూసుకెళ్లినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వారి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సిటీ మేనేజర్ నోవా సాల్డో ఈ దాడిని ధ్రువీకరించారు. "బోటులో వచ్చిన వ్యక్తి కాల్పులు జరిపి పారిపోయాడు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించాం" అని ఆయన తెలిపారు.ఈ ఘటన నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే సౌత్‌పోర్ట్ ప్రాంతానికి ఎవరూ రావొద్దని, ప్రజలందరూ తమ ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే 911కు సమాచారం ఇవ్వాలని కోరారు. సౌత్‌పోర్ట్ పోలీస్ డిపార్ట్‌మెంట్, బ్రన్స్‌విక్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం సంయుక్తంగా నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. పరారీలో ఉన్న దుండగుడిని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

## గుండెకు ఏఐ చికిత్స..

- **అంతర్జాతీయంగా ప్రెసిషన్ మెడిసిన్.. రీజనరేటివ్ మెడిసిన్‌పై ప్రత్యేక దృష్టి**
- **మనదేశంలోనూ ఊపందుకున్న పరిశోధన.. వైద్యం అందుబాటులోకి వస్తే విప్లవమే**
- **వ్యక్తులు వందేళ్లకుపైగా జీవించే అవకాశం**

అమరావతి, సెప్టెంబరు 28 అక్షరంన్యూస్)

ప్రపంచ వ్యాప్తంగా ఏటా లక్షల మంది గుండె జబ్బులతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో ఈ మరణాలను తగ్గించేందుకు నూతన వైద్య సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. అంతర్జాతీయంగా ప్రెసిషన్ మెడిసిన్, రీజనరేటివ్ వైద్యం ద్వారా వ్యక్తి వంద సంవత్సరాలకుపైబడి జీవించే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.నూతన విధానంలో గుండె సమస్యలను ముందుగానే గుర్తించి, దానికి అనుగుణంగా గుండెను రీజనరేట్ చేసే వైద్య విధానాలు అందుబాటులో రానున్నాయి.సోమవారం అంతర్జాతీయ 'హార్ట్ డే' సందర్భంగా హృదయ పరిరక్షణ, వైద్యంపై ప్రముఖ వైద్యులు కీలక సూచనలు చేశారు.

### ప్రెసిషన్ మెడిసిన్..

ప్రెసిషన్ మెడిసిన్.. అనేది వ్యక్తిగతీకరించిన చికిత్స. జీనోమిక్ డేటా, జీవనశైలి, పరిసరాల ఆధారంగా ఈ విధానంలో చికిత్స అందిస్తారు. ఒకే వ్యాధి అందరికీ ఒకే విధంగా ఉండదు. వ్యక్తుల జన్యువుల ఆధారంగా అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ఆయా వ్యక్తులకు వేర్వేరు ఔషధాలు, డోసులు అవసరమవుతాయి. ఈ క్రమంలో జీనోమిక్ డేటా ఆధారంగా శరీర తత్వాన్ని బట్టి మందుల వాడకం ఉంటుంది. మరోవైపు కృత్రిమ మేధ(ఏఐ) ద్వారా డ్రగ్ టాక్సిసిటీ, షుగర్, బీపీ, గుండె జబ్బు, అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించే వెసులుబాటు వచ్చింది.

## స్వదేశీకి దన్ను!

### నేవీ అధికారిణులకు ప్రత్యేక ప్రశంస

మన్ కీ బాత్ ప్రసంగం సందర్భంగా ప్రధాని భారత నౌకాదళానికి చెందిన ఇద్దరు మహిళా అధికారులతో ప్రత్యేకంగా సంభాషించారు. లెఫ్టినెంట్ కమాండర్లు దిల్‌నా,రూప.. ప్రపంచ ప్రదక్షిణ నిమిత్తం 'నావికా సాగర్ పరిక్రమ'లో పాలుపంచుకోవడం ద్వారా నిజమైన ధైర్యసాహసాలను, మొక్కవోని సంకల్పాన్ని ప్రదర్శించారని కొనియాడారు.

ఐఎన్ఎస్‌వీ 'తరిణి' నౌకలో వారి పరిక్రమ యాత్ర గత ఏడాది అక్టోబరు 2న గోవాలోని నేవల్ ఓషన్ సెయిలింగ్ నోడ్ నుంచి ప్రారంభమైంది. నాలుగు ఖండాలు, మూడు మహాసముద్రాలు, మూడు ద్వీపకల్పాలు, ప్రతికూల వాతావరణం, సవాళ్ల నడుమ 50 వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఈ ఏడాది మే 29న తిరిగి గోవా తీరానికి చేరుకున్నారు.

# విజయ్ తప్పు లేదు



చెన్నై తమిళనాడులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ముఖ్య వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధినేత విజయ్ రోడ్‌షో సందర్భంగా జరిగిన ఈ దుర్ఘటనలో 40మంది ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని కుది పేసింది. ఈ ఘటనపై వివిధ వర్గాల నుంచి విమర్శలు వస్తున్నప్పటికీ, విజయ్‌కు ఎలాంటి తప్పులేదని అన్నామలై పేర్కొన్నారు. "రోడ్‌షో నిర్వహణకు 7గంటల అనుమతి ఎందుకు ఇవ్వాలి 2గంటలకే అనుమతి ఇచ్చి ఉంటే సరిపోని పరిస్థితి ఉండేది కాదు" అని ఆయన అన్నారు.అన్నామలై మాట్లాడుతూ.."ఎంతమంది రాబోతున్నారో అంచనా వేసి, తగిన భద్రతా ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వం, పోలీసులదే. విజయ్‌పై నిందలు వేయడం కరెక్ట్ కాదు" అని స్పష్టం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ జడ్జి ద్వారా విచారణ జరిపిస్తామని చెప్పడాన్ని ఆయన ప్రశ్నించారు. "ఎవరిని విచారణాధికారిగా నియమించాలో సీఎం ముందుగానే చెప్పడం విచిత్రంగా ఉంది" అని వ్యాఖ్యానించారు. "విజయ్‌పై చెప్పులు విసిరిన ఘటనపై కూడా అనుమానాలు ఉన్నాయి. ఈ మొత్తం సంఘటనలో అనేక సందేహాస్పద అంశాలున్నాయి" అని అన్నామలై అన్నారు. ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# దేశంలో కుల రహిత సమాజంకై పోరాడుదాం!



## సిపిఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర పిలుపులో భాగంగా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 153వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్ టి పి సి. ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో కుల నిర్మూలన సదస్సు జరిగింది.

ఈ సందర్భంగా లిసీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా కార్యదర్శి కే రాజన్నలి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ లను తక్కువ కులాలుగా చూస్తూ వివక్షత చూపిస్తున్నారని, కుల గ్రామ బహిష్కరణలతో అవమానాలకు గురి చేస్తున్నారని అన్నారు. దేశంలో కుల రక్కసి ప్రజల్ని విభజించి, దోపిడీకి తోడ్పడుతుందని ఆయన తెలిపారు. కుల వివక్షత చట్ట ప్రకారం నేరమంటూనే పాలకవర్గ పార్టీలు కులతత్వాన్ని పెంచుతున్నాయని ఆయన అన్నారు. కులాంతర పెళ్లిళ్లు చేసుకున్నజంటలను పరువు, ప్రతిష్ట పేరుతో వేధించి వెంటాడి హత్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. మానవ పరిణామ క్రమంలో కులం పుట్టుక, మనిషి చైతన్యం సమాజంలో ప్రత్యేక చైతన్య, ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సత్యశోధక్ సంస్థ వ్యవస్థాపకులు జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకై కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కుల నిర్మూలన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పూలే, పెరియార్ రామస్వామి లాంటి సంఘసంస్కర్తలు కృషి చేశారని ఆయన తెలిపారు.

కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే కులరహిత సమాజం కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు.

ఈ యొక్క సదస్సుకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్, జిల్లా నాయకులు ఐ రాజేశం, బి బుచ్చయ్య, బి కొమరయ్య పెరుక వెంకటస్వామి,వెంకటస్వామి, వసంత్, ఆర్ రాయమల్లు, గుండు రాజయ్య, కుమార్, కనుక అక్క, ఏ సప్న, ఎస్ దేవి, ఎస్ స్వప్న. తదితరులు పాల్గొన్నారు.

# వడ్రంగి చూపు సజీవం..!

**- అనారోగ్యంతో కోటగిరి లక్ష్మయ్య మృతి - నేత్రదానం చేసిన కుటుంబం**
**- అభినందించిన సదాశయ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 28 అక్షరం న్యూస్:**

ఆయన మరణించినా.. చూపు మాత్రం సజీవంగానే ఉంది. మరో ఇద్దరి దేహంలో ఆయన నేత్రాలు ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు నేత్రదాత కుటుంబం. పెద్దపెల్లి జిల్లా కమాన్పూర్ గ్రామంలో నివసించే వడ్రంగి కోటగిరి లక్ష్మయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని మృతుని కుమారులకు సదాశయ బాధ్యులు లక్ష్మణ్ అవగాహన కల్పించారు. స్పందించిన కుమారులు కోటగిరి రాజయ్య, కోటగిరి కొమురయ్య ,కోటగిరి సదయ్య, కోటగ కోటగిరి రాము నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుని భార్య శంకరమ్మ కుమారులు, కోడళ్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, కమాన్పూర్ మండల అధ్యక్షులు చారి ,జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి అభినందించారు. లక్ష్మయ్య అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# బతుకమ్మ కోలాటాల మహిళలకు చీరల పంపిణీ చిలువేరు సమ్మయ్య గౌడ్

**ఎమండల కేంద్రంలోని 3 గ్రామాలకు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన సమ్మి గౌడ్**







**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్ :**

–తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోలాటాలు వేయనున్న మహిళలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ చీరలను అందజేశారు. కేసముద్రం మండలంలోని, ఉప్పరపల్లి,అర్పణ పల్లి, అమీనాపురం గ్రామాలకు చెందిన100 మంది కోలాటం మహిళా సోదరీమణులకు ఎసల్ల సత్యనారాయణ, చాగంటి రాము,పబ్బతి సారంగం,మోడెం రాజుహరిణి,ఎర్రంశెట్టి అశోక్ ల ఆధ్వర్యంలో తమకు ఏకరూప చీరలు కావాలని మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అడుగగా ఆడబిడ్డలందరికీ అన్నలా అండగా ఉంటానని వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని చీరలను అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆడబిడ్డలందరూ తనకు అక్క చెల్లెళ్ళు అని,వారిని తన తోబుట్టువులుగా భావించి అడగగానే చీరలను అందజేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని,నా అనేవారికి ఏ విషయంలోనైనా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఆనందం లోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా కోలాటం మహిళలు మాట్లాడుతూ అన్న మీ గొప్ప మనసుకు మీ ఔన్నత్యానికి మేము కృతజ్ఞతగా ఉంటామని,ఒక అన్నగా,ప్రతి కుటుంబానికి కొడుకులా మీరు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలు మరువలేనివని, మీ ఆశయాలకు మేము ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, లక్కాకుల సత్యనారాయణ, ఎసల్ల సత్యనారాయణ,చాగంటి రాము, మోడెం రాజు, పబ్బతి సారంగపాణి, కట్టన్న,విజేందర్ గౌడ్,గంధసిరి వెంకట్,రాజా నాయక్ పాల్గొన్నారు.

# పాలకులు మతాలను ప్రోత్సహిస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు

## కుల మత రహిత సమాజం కోసం ఐక్యంగా పోరాడుదాంలి. జూపాక శ్రీనివాస్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) ఆధ్వర్యంలో కుల నిర్మూలన వ్యతిరేక సభ గోదావరిఖనిలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూలి మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను153 అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు. మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయి అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , సావిత్రిబాయి పూలే, పెరియార్ రామస్వామి, చిట్యాల ఐలమ్మ లను స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు మన భారత దేశంలో వర్ణవ్యవస్థలో కానీ, దాని వారసురాలుగా ఉన్న కుల వ్యవస్థలో కానీ, పాత వర్గ దోపిడి వ్యవస్థలు మారి, కొత్త దోపిడీ వ్యవస్థలు ఏర్పడుతున్నప్పటికీ, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతిసూద్ర (దళిత) కులాలుగానే చూడబడుతున్నాయని ప్రపంచంలో మిగతా దేశాల్లో బానిస వ్యవస్థ ఏర్పడినప్పుడు బానిసలు ఎటువంటి పరిస్థితుల్లో కూడా స్వాతంత్రులుగా గాని, యజమానులుగా కానీ వీళ్లు లేదని శాశ్వత నిషేధాలు లేవని. మనదేశంలో బానిస వ్యవస్థకు మారు రూపమే వర్ణవ్యవస్థ అని అన్నారు. కుల రాకాసిని కూకటివేళ్లతో నిర్మూలించగలిగినప్పుడే కుల వ్యవస్థ పోతుందని అన్నారు.లిస్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపులిస్థానిక సంస్థల ఎన్నికల్లో బలమున్నచోట పోటీ చేసేందుకు పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు గాను స్థానిక సంస్థల ఎన్నికలను ఉపయోగించుకోవాలని పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతర్గాము మండలంలో మెజార్టీ స్థానాలలో పోటీ చేసి గెలుపు దిశగా ఉండే విధంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ఐక్యంగా కృషి చేయాలని, ప్రశ్నించే గొంతులను, పోరాడే శక్తులను ఎన్నికల్లో గెలిపించాలని జుపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ , జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న ఈసంపల్లి రాజేందర్ , గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాములు, కలువల రాయమల్లు, చిలుక రాజు, అరుణోదయ ఓదెలు, నాని, రాజయ్య, సారంగపాణి,తదితరులు. పాల్గొన్నారు

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 28(అక్షరం న్యూస్)**

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఓదెల గ్రామంలో దుర్గామాత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువులకు అంత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటి. విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు. దక్షిణాయానంలో వచ్చే ఈ పండుగ వెనుక ఎంతో ప్రాధాన్యత ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల ప్రసిడెంట్ ఐరెడ్డి వెంకటరెడ్డి మండల కన్వీనర్ డాక్టర్ కనికి రెడ్డి సతీష్ మండల ప్రధాన కార్యదర్శి చింతం మొగిలి గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు కుమార్,నరేష్ మాజీ రైతుసమితి కన్వీనర్ మహేందర్ మాజీఆలయ ధర్మకర్త వెంకటస్వామి,కుమార్ నాయకులు,కార్యకర్త లు శ్యామ్,శ్రవణ్, మల్లయ్య గ్రామ ప్రజలు భక్తులు

# బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసీస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.!

## ఇ నరేష్, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యాన, జిల్లా నాయకులు లిమేరుగు చంద్రయ్య అధ్యక్షతన, అంతర్గాం మండలం, పెద్దంపేట లోని పార్టీ కార్యాలయంలో కుల నిర్మూలన సదస్సు జరిగింది., ప్రతి సంవత్సరం లాగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు మహాత్మా జ్యోతి రావు పూలే స్థాపించిన "సత్యశోధక్ సమాజ్" 153వ దినోత్సవాన్ని పురస్కరించుకొని "కుల నిర్మూలన సదస్సు"ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఇ నరేష్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే ఆయన సహధర్మచారిణి సావిత్రిబాయి ఆనాడు సమాజంలో ఉన్న కుల,మత దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు క్రృషి చేశారని, నిరుపేదవర్గాలను చేరదీసీ అక్షర్యాభ్యాసం చేసి చైతన్య పరిచారని, ఈనాడు దేశంలో పాలక ప్రభుత్వాలు ప్రజల మధ్య కుల మతాల పేరిట చిచ్చు పెడుతూ కుల దురాహంకార దాడులకు, హత్యలకు కారకులవుతున్నారని, ఈ పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, బ్రాహ్మణయ హిందుత్వ పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సధస్సుకు పార్టీ జిల్లా నాయకులు ఐ రాజేశం, కోడిపుంజుల జ్యోతక్క, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, పెద్దంపేట తాజా మాజీ ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేష్, పార్టీ డివిజన్, మండల నాయకులు ఆరుమూల్ల తిరుపతి, సమ్మెట తిరుపతి, మాలెం తిరుపతి, ఇ బాబు, ఎన్ రమేష్, కె స్వప్న, కె చంద్రయ్య, పి అమృతమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి ఓటేశారు అభివృద్ధి చేసి చూపిస్తా

## మహిళా భవన ప్రారంభోత్స కార్యక్రమంలో ఎమ్మెల్యే





**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 28(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోనికనగర్తి గ్రామంలో 24.30 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు మరియు మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘం భవనం ప్రారంభోత్సవం చేశారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ
కాంగ్రెస్ సర్కార్ తోనే సంక్షేమంజరుగుతుందని ఆశీర్వదించి ఓటేశారు అభివృద్ధి చేసి చూపెడతానని అన్నారుమహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘాల భవనాలు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. కనగర్తి గ్రామంలో తాను శాసనసభ్యుడుగా ఎన్నికైనప్పటి నుండి రూ. 1.03 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు గారు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో.ఏపీఎం సంపత్ గ్రామ ప్రత్యేక అధికారి రాజు సి సి మారెళ్ళ శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆలయ చైర్మన్. చీకట్ల మొండయ్య పిట్టల రవికుమార్ ముదిరాజ్ చొప్పరి రాజయ్య ముదిరాజ్ ఆకుల మహేందర్ మాజీ సర్పంచ్ గోపు నారాయణరెడ్డి. కందుల సదాశివ్ మహిళలు మహిళా సంఘాల నాయకులు మరియు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### మహా చండీ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు
### ప్రత్యేక పూజలు నిర్వహించిన గుండేటి



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 28 (అక్షరం న్యూస్)**
ఓదెల మండలం కొలనూరులో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ,సుఖ సంతోషాలతో , సిరి సంపదలతో , పాడిపంటలతో జీవించాలని కోరుకున్నట్టు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంటు విజయ రమణ రావు నాయకత్వం ఈ ప్రాతం అభివృద్ధిలో దూసుకుపోతుది అని అన్నారుఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## నేడు సింగరేణి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఫ్యామిలీ డే వేడుకలు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 28 అక్షరం న్యూస్:**
రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో నేడు సోమవారం సాయంత్రం 06:00 గంటల నుండి రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు సద్దుల బతుకమ్మ ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించబడునని అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట- పాటలు నిర్వహించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడంమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయబడునని అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపీపీ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 28 అక్షరం న్యూస్:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీలకు స్థానిక సంస్థల్లో రాజకీయ అవకాశాలు పెంచేందుకు కృషి చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. జనాభాలో ఎంత శాతం ఉంటే అంత అవకాశాలు కల్పించాలనే రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఎంతో సాహసోపేతంగా తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం వల్ల బీసీ వర్గాల ప్రజలు రాజకీయంగా మెరుగైన అవకాశాలు పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాలరాసే విధంగా ఎవరు ప్రయత్నం చేయవద్దని కోరారు.

## అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండీ..!

### - నేత్రదాత పెంన్డ్డి బుచ్చిరెడ్డి సంస్మరణలో వక్తల పిలుపు-- కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 28 అక్షరం న్యూస్:**
అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి జాతీయ ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పిలుపునిచ్చారు. రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామానికి చెందిన పెండ్లి పుచ్చిరెడ్డి రైతు ఇటీవల మృతి చెందగా. కుటుంబ సభ్యులు బుచ్చిరెడ్డి నేత్రాలను దానం చేసి ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మృతుని నివాసంలో గురువారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూక రమేష్, సాన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఇంటి పెద్దను కోల్పోయిన కోల్పోయిన విషాదంలో కూడా బుచ్చిరెడ్డి నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన మృతుని , భార్య, కుమారులు పలువురికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అన్ని దానల్లోకెల్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు. లింగమూర్తి నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారి బంధువులలో 20 మంది నేత్ర అవయవ దేహదానాలకి ముందుకు రావడం జరిగింది వారికి డోనార్ కార్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజీనామా సదాశయ బాధ్యులు మహేందర్ రెడ్డి, లెగిసెట్టి మధు ,ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు ఉద్యోగులు బంధుమిత్రులు పాల్గొన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులను మరియు నేత అవయవ దేహదానాలకు ముందుకు వచ్చిన వారిని జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి ప్రచార కార్యదర్శి వాసు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత , రామగిరి మండల అధ్యక్షులు గంట వెంకట రమణారెడ్డి అభినందించారు.

## మినీ ట్యాంక్ బండుపై సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు

### ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదూ శాంతియుతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 28 అక్షరం న్యూస్**
శాంతియుతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మినీ ట్యాంక్ బండ్ పై సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద సోమవారం రోజున బతుకమ్మ వేడుకలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ ఆడే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగు ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, సద్దుల బతుకమ్మ పండగలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలను అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, నిమజ్జనం చేసే ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం, లైటింగ్, ఇతర సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే విజయరమణరావు పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పండుగల సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ ఎ.ఈ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించడం మాజీ ఎంపీ కవిత.

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్ :-**



ఇంటికన్నే మాజీ సర్పంచ్ గణపరపు రమేష్ –సరిత ల కూతురు నూతన వస్త్రలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన భారాస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు కవిత మాలోత్.కార్యక్రమంలో నీలం దుర్గేష్,కముటం శ్రీనివాస్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,పెదగని వెంకన్న,పెదగని రాము,సట్ల వెంకన్న,బాణోత్ వెంకన్న,ఏర్పుల కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ



**రామగిరి( పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 28 అక్షరం న్యూస్:**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ నుండి విడుదల అయిన 3 లక్షల రూపాయల నిధులతో ఆదివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని శివ వీరబ్రహ్మేంద్ర స్వామి , శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం ముందు సీసీ రోడ్డు నిర్మాణ పనులను పన్నూరు మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపన్న, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కోర్ కొప్పుల నీరజ, తులసి రామ్, సెంటె నరి కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, మాజీ సర్పంచ్ దేవునూరి శ్రీనివాస్, రజిత సంఘటిత మండల అధ్యక్షుడు ఉదుత శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ మట్ట రాజ్ కుమార్, దేవునూరి రాజేష్, శ్రీధర్ వీణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి యురేనియం మైన్స్ కోసం విదేశాల్లో కన్సల్టెన్సీ నియామకం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 28 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



భారత ప్రభుత్వ విద్యుత్ రంగానికి చెందిన ప్రముఖ సంస్థ ఎన్టిపిసి తన భవిష్యత్ అణు విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు కావలసిన ఇంధనాన్ని (యురేనియం) భద్రపరచుకోవడంలో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం విదేశాల్లో ఉరేనియం మైన్స్ గుర్తించే బాధ్యతను ఒక ప్రత్యేక కన్సల్టెన్సీ సంస్థకు అప్పగించేందుకు చర్యలు ప్రారంభించింది.

ఈ క్రమంలో, యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తో ఎన్టిపిసి ఇప్పటికే అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. కన్సల్టెన్సీ సంస్థ మైన్స్ సాధ్యాసాధ్యాలు, వనరుల పరిమాణం, లాజిస్టిక్స్ ఖర్చులు, ఆస్తుల స్వాధీనం వంటి అంశాలపై సమగ్ర అధ్యయనం చేయనుంది.ప్రస్తుతం భారత్‌లో ఉరేనియం ఉత్పత్తి పరిమిత ప్రాంతాల్లోనే కొనసాగుతుండగా, విదేశీ ప్రాజెక్టుల ద్వారా మరిన్ని ఇంధన వనరులను సురక్షితం చేసుకోవాలన్నదే ఎన్టిపిసి వ్యూహం. ఈ చర్యలతో దేశంలో అణు విద్యుత్ ప్రాజెక్టులు నిరాటంకంగా కొనసాగేందుకు అవసరమైన ఇంధనం లభ్యమయ్యే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు తీరుస్తున్నాం జాగ్రత్తగా ఉండండి

జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 28: పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ వరద గేట్లు, కడెం గేట్లు తెరవడం మరియు కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో నీటి స్థాయి పెరిగిన నేపథ్యంలో గేట్లు ఎత్తే అవకాశం ఉందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రవీంద్ర చారి తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద–"ప్రాజెక్ట్ గేట్లు ఎత్తే అవకాశం ఉండటంతో 7 నుండి 8 లక్షల క్యూసెక్కుల వరద నీటిని కిందకు వదిలే పరిస్థితి ఏర్పడవచ్చు. కాబట్టి నదీ పరివాహక ప్రాంతంలో చేపలు పట్టడానికి గాని, పశువులు, గొర్రెలను మేపడానికి గాని వెళ్లకుండా పల్లె ప్రజలు, రైతులు, గొర్రెకాపరులు అప్రమత్తంగా ఉండాలి" అని హెచ్చరించారు.

## ఆలయానికి వెండి కిరీటాల వితరణ




**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 28 అక్షరం న్యూస్**

:మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన లంబు వింధ్య సదాశివరెడ్డి దంపతులు మొట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ గణపతి రామాలయం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలలోని సీత, రామ, లక్ష్మణ,ఆంజనేయ స్వామి విగ్రహాలకు సుమారు రెండు కిలోల... 300 గ్రాముల వెండి కిరీటాలను చేయించి విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్చారణ మధ్యన ఆ దేవత మూర్తుల విగ్రహాలకు అలంకరించడం జరిగింది. వెండి కేటాలను అందజేసిన సదాశివరెడ్డి, వారి కూతురు, కుమారుడు, కోడలు... కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సత్కరించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ దోమ్మటి రవి, కోశాధికారి దోమ్మటి భాస్కర్, మాజీ సర్పంచ్, ఆలే అభివృద్ధి సలహాదారుడు తుల మనోహర్రావు. కమిటీ సభ్యులు అలాగే గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి గ్రామంలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు గ్రామస్తుల కృతజ్ఞతలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**





రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ మేడిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున మేడిపల్లి గ్రామంలోని హనుమాన్ గుడి వద్ద ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు అంధకారంలో ఉండే ఈ గ్రామం ఐమాస్ లైట్లతో వెలుగులు విరజిమ్ముతోంది.. దసరా పండుగ సద్దుల బతుకమ్మ పండగ ఉన్న ఈ తరుణంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం హర్షనీయమని గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర గల మేడిపల్లి గ్రామంలో గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోలేక కనీసం వీధిలైట్లు లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతుండగా మేడిపల్లి గ్రామం ప్రజల యొక్క పరిస్థితిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు తెలిపిన వెంటనే స్పందించి నా ఎమ్మెల్యే రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీ కి లెటర్ రాసి బతుకమ్మ రోజున మేడిపల్లి మహిళా సోదరీమణులు హైమాక్స్ లైట్ల వెలుగుల్లో ఆనందంగా బతుకమ్మ ఆడుకోవడం కోసం ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని లేఖ ద్వారా కమిషనర్ కు తెలుపడంతో రామగుండం కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ యుద్ధ ప్రాతికరంగా పనులు జరిపించి మేడిపల్లి గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని మల్లేష్ తెలిపారు వంద సంవత్సరాల చరిత్ర గల గ్రామంలో హైమాక్స్ విద్యుత్ లైట్లు వెలగడంతో మేడిపల్లి గ్రామం ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి గ్రామ ప్రజల ముఖాల్లో చిరునవ్వు చూసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మరియు పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణశ్రీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ లైట్లు ఏర్పాటు చేయడానికి ఎంతగానో శ్రమించిన కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులకు, మున్సిపల్ కాంట్రాక్టర్,ఎన్పీడీసీఎల్ సిబ్బందికి మేడిపల్లి గ్రామ ప్రజల తరఫున డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ ప్రజలతో పాటు ఒకటో డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ రవికంటి నాగరాజు,ముసుపట్ల రాజు,నితీష్,ముసుపట్ల కిష్టయ్య,మణికంఠ,అఖిల్, పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్ ఉద్యోగ పత్రం స్వీకరించిన ఉదయ్ కుమార్

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 28:**

మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రభాకర్, లక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు ఉదయ్ కుమార్ ఇటీవల గ్రూప్–1 ఫలితాల్లో ప్రతిభ కనబర్చి, గ్రేడ్ %××% మున్సిపల్ కమిషనర్ హోదాను సంపాదించాడు. శనివారం హైదరాబాదులో తమ్ముడు పృథ్వీ కుమార్ తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నుంచి ఉద్యోగ పత్రాన్ని స్వీకరించారు, సందర్భంగా గ్రామస్తులు తదితరులు అభినందించారు



## నియోజవర్గ ప్రజలందరికీ సద్దులబతుకమ్మ శుభాకాంక్షలు...

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

- పూలను,ప్రకృతిని దైవంగా భావించే గొప్ప పండుగ బతుకమ్మ.
- మానవ జీవన విధానానికి ఈ పండుగ నిదర్శనం.




**కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్:**

పూలను దైవంగా భావిస్తూ ప్రకృతిని కాపాడుతూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని,ఎంగిలిపూలతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులను పూజిస్తూ జరుపుకుంటారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని ఇక్కడ జరుపుకునే బతుకమ్మ పండుగ చిన్న,పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట్లో ఆనందంగా జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు పట్టంగట్టిన భారతీయులు..

## రాఖీ సందర్భంగా 17 వేల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా





రాఖీ పండగ వస్తుందంటే చాలు నెల రోజుల ముందు నుంచే మార్కెట్ లో సందడి మొదలవుతుంది. తోబుట్టువులు ఆనందంగా జరుపుకునే పండగ. ఈ సంవత్సరం రాఖీ పండుగ ఆగస్టు 9న జరుపుకోనున్నారు. ఇప్పటికే సోదరీమణులు రాఖీ కట్టేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఈ ఏడాది రాఖీ పండగ కేవలం సాంప్రదాయ పండుగగా మాత్రమే కాదు.. పెద్ద వ్యాపారాన్ని జరిపిన పండగగా నిలిచిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ వెల్లడించింది. సోదరులు , సోదరీమణులు ప్రేమతో జరుపుకునే అతిపెద్ద పండుగ రాఖీకి కేవలం ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ నుంచి గల్లీ వరకూ మార్కెట్లలో షాపింగ్ చేయడానికి జనం భారీగా తరలివస్తున్నారు. మన దేశంలో వ్యాపారుల సంస్థ అయిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ఈ పండుగకు సంబంధించి ఒక అంచనా వేసింది. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా రాఖీ పండగ సందర్భంగా జరిగిన వ్యాపారం దాదాపు రూ.17,000 కోట్లు ఉంటుందని అంచనా వేసింది. దీనితో పాటు స్వీట్లు, పండ్లు, బహుమతుల కోసం దాదాపు రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తున్నారని అంచనా. ఈసారి మార్కెట్లో లభించే రాఖీలు చాలా ప్రత్యేకంగా ఉన్నాయి. రాఖీలలో కూడా అనేక కొత్త డిజైన్లు, థీమ్‌లు కనిపిస్తున్నాయి. ప్రత్యేకత ఏమిటంటే ఈసారి చైనాలో తయారు చేసిన రాఖీ లేదా పండుగ వస్తువులు మార్కెట్లో అస్సలు అందుబాటులో లేవు. ఈ సంవత్సరం రాఖీ పండుగ అన్నదమ్ముల, అక్కాచెల్లెల ప్రేమకు మాత్రమే కాదు, దేశభక్తి, స్వావలంబన భారతదేశం స్ఫూర్తిని కూడా కలిగి ఉంది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా దేశ సైన్యం తన ధైర్యాన్ని ప్రదర్శించింది. క్విట్ ఇండియా ఉద్యమం కూడా ఆగస్టు 9న జరుపుకుంటారు. ఈ ఏడాది రాఖీ పండుగ కూడా అదే రోజున జరుపుకోనున్నారు. అందువల్ల ఈసారి రాఖీ పట్ల మార్కెట్లలో భిన్నమైన ఉత్సాహం, దేశభక్తి భావన కనిపిస్తుంది. ఈసారి రాఖీ దేశభక్తికి, సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకగా ఉంటుందని చాందినీ చౌక్ ఎంపీ, అఖిల భారత వర్తకుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. ముఖ్యంగా సైనికులకు అంకితం చేసిన రాఖీలకు డిమాండ్ కూడా బాగా పెరిగింది. ప్రతి నగరంలో సైనికులకు రాఖీ కట్టి వారిని సత్కరిస్తున్నారు. ఈసారి మార్కెట్లో అనేక కొత్త , ప్రత్యేకమైన డిజైన్ల రాఖీలు కనిపిస్తున్నాయి. సాంప్రదాయ రాఖీలతో పాటు, వోకల్ ఫర్ లోకల్, డిజిటల్ రాఖీ, మోడీ రాఖీ, ఆత్మనిర్భర్ భారత్ రాఖీ, జై హింద్ రాఖీ, వందేమాతరం రాఖీ వంటి అనేక థీమ్ ఆధారిత రాఖీలు బాగా అమ్ముడవుతున్నాయి. దీనితో పాటు పర్యావరణం పట్ల అవగాహన కారణంగా పర్యావరణ అనుకూల రాఖీల పట్ల క్రేజ్ కూడా పెరిగింది. నేల, విత్తనాలు, ఖాదీ, వెదురు, పత్తి వంటి సహజ వస్తువులతో తయారు చేసిన రాఖీలను ప్రజలు ఇష్టపడుతున్నారని చెప్పారు.ఈసారి దేశంలోని వివిధ సంస్కృతులు,యు కళలు కూడా రాఖీలలో చోటు సంపాదించాయి. ఉదాహరణకు ఛత్తీస్‌గఢ్ నుంచి కోసా రాఖీ, కోల్‌కతా నుంచి జనపనార రాఖీ, ముంబై నుంచి సిల్క్ రాఖీ, నాగ్‌పూర్ నుంచి ఖాదీ రాఖీ, జైపూర్ నుంచి సంగనేరి రాఖీ, పూణే నుంచి సీడ్ రాఖీ, జార?ండ్ నుంచి వెదురు రాఖీ, అస్సాం నుంచి టీ లీఫ్ రాఖీ, బీహార్ నుంచి మధుబని రాఖీలు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ఈ రాఖీలు అందంగా కనిపించడమే కాదు స్థానిక మహిళా వ్యవస్థాపకులు, స్వయం సహాయక బృందాలు, చేతివృత్తులవారికి కూడా సహాయపడతాయని ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. ఇది మహిళా సాధికారతకు, స్థానిక పరిశ్రమను ప్రోత్సహించడానికి మంచి మార్గంగా మారుతోందని చెప్పారు. ఇప్పుడు భారతీయ వినియోగదారులు గర్వంగా, ఆత్మగౌరవంతో పండుగలను జరుపుకోవడం ప్రారంభించారు. దేశ ప్రజలు మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ఇష్టపడుతున్నారు. నా దేశం ఇక్కడ తయారీ అయ్యే వస్తువులనే ఉపయోగించాలంటే భావన ప్రతి ఇంటికి చేరుకుంటోందని చెప్పారు.

# బిజినెస్

## పేటీఎంకు సెబీ హెచ్చరికలు.. 2 లావాదేవీలు చట్టవిరుద్ధమని ఆరోపణ!




ముంబయి: ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుంచి హెచ్చరికలు అందాయి. 2021-22లో పేటీఎం పేమెంట్స్‌తో జరిపిన రెండు లావాదేవీలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించింది.కంపెనీ ఆడిట్ కమిటీ, షేర్‌హోల్డర్ల నుంచి అనుమతి లేకుండానే వాటిని నిర్వహించినట్లు పేర్కొంది. సెబీ నుంచి తమకు సోమవారం లేఖ అందినట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేటీఎం వెల్లడించింది.సెబీ పేర్కొన్న రెండు లావాదేవీల మొత్తం రూ.324 కోట్లు, రూ.36 కోట్లు ఉంటుందని అంచనా. ఈ ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సెబీ స్పష్టం చేసింది. దీనిపై వీలైనంత త్వరగా స్పందించాలని పేటీఎంను ఆదేశించింది. దిద్దుబాటు కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని పేర్కొంది.సెబీ హెచ్చరికలపై పేటీఎం స్పందించింది. తాము నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొంది. అలాగే సెబీ నోటీసుల వల్ల తమ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలిపింది. సెబీ ఇప్పటికే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజా పరిణామాల నేపథ్యంలో కంపెనీ షేరు మంగళవారం నష్టాల్లో ట్రేడవుతోంది. రెండు శాతానికి పైగా నష్టపోయి రూ.458 వద్ద ట్రేడవుతోంది.

## ఎస్‌బీఐ, బీఓబీ నుంచి స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్స్.. వారికి 7.75% వడ్డీ





ప్రభుత్వరంగ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను తీసుకొచ్చాయి.ఎస్‌బీఐ 444 రోజుల ఎఫ్‌డీని తీసుకురాగా.. బ్యాంక్ ఆఫ్ బరోడా మాన్‌సూన్ ధమాకా పేరుతో రెండు కాల వ్యవధులతో ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్‌ను తీసుకొచ్చింది.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తగా 444 రోజుల కాల వ్యవధితో కొత్త ఎఫ్‌డీ పథకాన్ని ప్రకటించింది. దీనిపై 7.25 శాతం వడ్డీ అందిస్తోంది. ఎస్‌బీఐలోని ఇతర ఎఫ్‌డీ పథకాలతో పోలిస్తే అత్యధిక వడ్డీ ఇస్తున్న పథకం ఇదే. ప్రస్తుతం 400 రోజులకు అమృత్ కలశ్ పేరిట మరో డిపాజిట్ పథకాన్నీ ఎస్‌బీఐ అందిస్తోంది. దీనిపై 7.10 వడ్డీ లభిస్తుంది. సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అదనం. ఈ పథకం గడువు ఈ ఏడాది సెప్టెంబర్ 30తో ముగియనుంది.ఎస్‌బీఐ ఎఫ్‌డీ రేట్లు...బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తగా రెండు కాలవ్యవధులతో ఎఫ్‌డీ పథకాలను తీసుకొచ్చింది. 333 రోజులకు ఎఫ్‌డీ చేస్తే సాధారణ పౌరులకు 7.15 శాతం వడ్డీని బ్యాంక్ అందిస్తుంది. సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. అలాగే 399 రోజులకు అందిస్తున్న మరో ఎఫ్‌డీ డిపాజిట్లపై అత్యధికంగా 7.25 శాతం వడ్డీని అందిస్తోంది. సీనియర్ సిటిజన్లకు అత్యధికంగా 7.75 వడ్డీని ఇస్తున్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వర్షాకాలంలో పొరబాటున కూడా ఈ ఆహారాల జోలికి వెళ్లకండి..

### -లేదంటే లేనిపోని చిక్కుల్లో పడతారు



సగటు మధ్య తరగతి ఇంట్లో సమయానికి కూరగాయలు లేకపోయినా పప్పు మాత్రం తప్పనిసరిగా ఉంటుంది. మాంసాహారం తీసుకోని వారికి శరీరంలోని ప్రొటీన్ల లోపాన్ని తీర్చే ఏకైక మార్గం పప్పు మాత్రమే.అందుకే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆహారంలో వీటిని తీసుకోవాలని నిపుణులు చెబుతుంటారు.పప్పులు పోషకాలతో నిండి ఉంటాయి. ప్రొటీన్, పీచుతో పాటు మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఐరన్ వంటి వివిధ మినరల్స్ పప్పులలో లభిస్తాయి. పప్పులు తినడం వల్ల శరీరంలో పోషకాహార లోపం తలెత్తదు. పప్పులు తింటే ఆరోగ్యానికి నష్టమేమీ ఉండదు. కానీ వర్షాకాలంలో మాత్రం వీటిని తినకూడదు. విచిత్రంగా అనిపించినా ఇది నిజం. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ కింది 3 రకాల పప్పులు అస్సలు ముట్టుకోకూడదు.వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే గ్యాస్, గుండెల్లో మంట, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు సంభవించవచ్చు. కంది పప్పు తినడం వల్ల కూడా ఇలాంటి సమస్యలు రావచ్చు. పప్పులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. శరీరంలో పీచుపదార్థం పెరిగితే అజీర్తి సమస్య వస్తుంది. కడుపు ఉబ్బరం సమస్యలు వస్తాయి. శరీరంలో అసౌకర్యం ఏర్పడుతుంది.రాజ్మాను బాగా ఉడకబెట్టి తినకపోతే జీర్ణ సమస్యలు వస్తాయి. ఈ పప్పులలో ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాపర్, పొటాషియం ఉంటాయి. వర్షాకాలంలో రాజ్మా తినడం వల్ల అజీర్ణం ఏర్పడుతుంది. చాలా మంది శనగలు ఉడికించి, లేదంటే మొలకెత్తించి తినడానికి ఇష్టపడతారు. వర్షాకాలంలో ఈ పప్పు తినకపోవడమే మంచిది. శనగలు లాభదాయకంగా ఉన్నప్పటికీ, ఈ సీజన్లో వాటిని తినడం వల్ల గ్యాస్, ఉబ్బరం సమస్యలు వస్తాయి.

## చియా సీడ్స్ ఇలా తింటేనే.. పుష్కలమైన పోషకాలు..! తప్పుగా తింటే



చియా విత్తనాలు పోషక మూలకాల నిధి. వాటిలో విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. దీని వినియోగం అనేక సమస్యల నుండి శరీరానికి ఉపశమనం కలిగించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.దీన్ని రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం తీసుకోవడం ద్వారా, జీర్ణక్రియ నుండి బరువు నియంత్రణ వరకు మీరు అద్భుతమైన ప్రయోజనాలను పొందుతారు. చియా సీడ్స్‌లో ఉండే ఒమేగా 3, కాల్షియం, ఫైబర్, ప్రొటీన్, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడంలో, ఎముకలను బలోపేతం చేయడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో, మెదడుకు పదునుపెట్టడంలో, చర్మం, జుట్టుకు సంబంధించిన సమస్యలను దూరం చేయడంలో చాలా మేలు చేస్తాయి. చియా విత్తనాలను ఎలా తినాలో చాలా మందికి తెలియదు. కానీ, రాత్రిపూట చియాసీడ్స్ నీటిలో నానబెట్టి, ఉదయం పూట ఖాళీ కడుపుతో తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.చియా విత్తనాలు కడుపుకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను పటిష్టం చేయడంతోపాటు అనేక వ్యాధులను నివారిస్తాయి. చియా విత్తనాలు తగినంత మొత్తంలో ఫైబర్ కలిగి ఉంటాయి. ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలలో మీకు చాలా ప్రయోజనాన్ని ఇస్తుంది. జీర్ణవ్యవస్థను పటిష్టంగా ఉంచడానికి, చియా గింజలను రాత్రిపూట నీటిలో నానబెట్టి తినడం మంచిది.చియా విత్తనాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. నీటిలో నానబెట్టిన చియా గింజలను తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు, వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుంది. చియా సీడ్స్ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అనేక వ్యాధుల నుంచి కాపాడుతుంది. మీరు ఊబకాయం సమస్యతో పోరాడుతున్నట్లయితే, చియా విత్తనాలను ఖచ్చితంగా తినాలంటున్నారు నిపుణులు. ఇది తక్కువ క్యాలరీ కంటెంట్‌ను కలిగి ఉంటుంది. దీంతో మీకు ఎక్కువ సమయం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. చియా గింజల వినియోగం శరీరంలో కొవ్వు కట్టర్‌గా పనిచేస్తుంది. బొడ్డు కొవ్వుతో పోరాడుతున్న వారికి చియా విత్తనాల వినియోగం కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం నీటిలో నానబెట్టిన చియా గింజలను తీసుకోవడం వల్ల బరువు తగ్గడంలో చా లా మేలు జరుగుతుంది.చియా గింజల్లో ఉండే కాల్షియం ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. దీని వినియోగం ఎముకలకు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుంది. ఇది బోలు ఎముకల వ్యాధి వంటి తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. చియా గింజల్లో తగినంత కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ మీ ఎముకలను దృఢంగా ఉంచుతాయి.

# అట్టహాసంగా బతుకమ్మ వేడుకలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/28 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:

బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాకుండా తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, మహిళల సామాజిక కలయికను ప్రోత్సహించే ఆచారంగా నిలిచిందని జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగిన వెన్నముద్ద బతుకమ్మ ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, పూలతో అలంకరించిన గౌరమ్మకు పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలలో భాగంగా ఇంటర్మీడియట్ శాఖ విద్యాశాఖ, ఆధ్వర్యంలో ఈ వేడుకలను విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన బతుకమ్మ పండుగలో గౌరమ్మకు పూలతో పూజించడం ప్రధాన ప్రత్యేకత అని, ఇతర పండుగల మాదిరి నైవేద్యాలకన్నా పూలనే సమర్పించడం బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపును కల్పిస్తుందని పేర్కొన్నారు. పూలను పూజించే మన సంస్కృతి గొప్పదని ఆమె అన్నారు. స్త్రీల ఐక్యత, కుటుంబ సఖ్యతకు ప్రతీకగా నిలిచే వెన్నముద్ద బతుకమ్మలో చిన్నారులు, మహిళల ఉద్యోగులు పాటలు పాడి, ఆటలాడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ వేడుకల్లో జి ఈ సి ఈ ఓ అన్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ములకలపల్లి ప్రిన్సిపల్ కల్పన, విద్యాశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది, మరియు కస్తూరిబా గాంధీ విద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## దుర్గమ్మ పూజలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /28 సెప్టెంబర్/ అక్షరం న్యూస్: శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామవరం, చిట్టి రామవరం, గరీబ్ పేట లలో భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ దుర్గ మాత అమ్మవారిని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు దర్శించుకొని పూజలు నిర్వహించారు. నాగ సీతారాములకు సాదర ఆహ్వానం పలికిన మండపాల నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించి సత్కరించారు.

## కరూర్ రోడ్ షోలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/28 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :

తమిళనాడు లో ని కరూర్ టీవీకె పార్టీ చీఫ్ విజయ్ ప్రచార సభలో తొక్కిశాలట ఘటన తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందని రాష్ట్ర మైనార్టీ నాయకులు డా.నయీమ్ ఖురేషి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమిళ వెంట్రి కలగం పార్టీ అధినేత నటుడు విజయ్ కరూర్ లో నిర్వహించి రోడ్ షో కు నాలుగు గంటలు ఆలస్యంగా రావటంతో అధిక సంఖ్యలో అభిమానులు కదిలి రావడం తో ఘోర తొక్కిసలాట జరిగిందని మహిళలు, చిన్నారులు తో కలిపి 40 మంది మృతి చెందడం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని మృతల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## భగత్ సింగ్ శాస్త్రీయ ఆలోచనలు నేటితరానికి స్ఫూర్తి

- దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరులను విస్మరిస్తున్న కేంద్రం
- దేశ రక్షణకోసం వామపక్ష, ప్రగతిశీల, లౌకిక, ప్రజాస్వామిక శక్తులు ఏకంకావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా భగత్సింగ్ 118వ జయంతి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /28 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:

దేశ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి స్వాతంత్రోద్యమంవైపు నడిపించిన భగత్ సింగ్ నేటి తరానికి స్ఫూర్తి అని, అయన శాస్త్రీయ ఆలోచనల ఆచరిస్తూ యువత మేల్కొనాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్ర పఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ లెనిన్ ఆలోచనలను పుణికిపుచ్చుకుని జాతీయోద్యామాలను నడిపించాడని, భగత్ సింగ్ తన రచనలలో 'నేను నాస్తికుడిని ఎందుకు?' వంటి వ్యాసాల ద్వారా కేవలం దేశభక్తి మాత్రమే కాదు, శాస్త్రీయ దృక్కోణం, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల తన కట్టుబాటు స్పష్టంగా తెలియజేస్తాయన్నారు. తాను ఉరికంబం ఎక్కేముందు సైతం లెనిన్ రచనల చదివేందుకు అవకాశం ఇవ్వాలని కోరిన నికార్సైన దేశభక్తుడని అన్నారు. స్వతంత్ర పోరాటంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కేంద్రం దేశభక్తులుగా చిత్రీకరిస్తూ దేశంకోసం ప్రాణాలర్పించిన వారిని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మోడీ పాలన నాటి బ్రిటీష్ తెల్లదొరల, రజాకార్ల పాలనను తలపిస్తోందని, చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ నిరంకుషపాలనను కొనసాగిస్తున్నారని, మరోవైపు ప్రజలు నిర్మించుకున్న 400కు పైగా ప్రభుత్వ సంస్థలను ఆదానీ, అంబానీలాంటి కుభేరులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. మోడీ తీరుతో దేశ సమైక్యత, సమగ్రతలకు ప్రమాదం ఏర్పడిందని, ప్రమాదకర పాసిస్టు నిరంకుశ, హిట్లర్ తరహా పాలనను కొనసాగిస్తున్న పరిస్థితిలో నాటి అమరవీరులు భగంధ్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని దేశ ప్రజలు స్వదేశీ పాలకులపై తిరిగబడాలని, అదే ఆయనకిచ్చే నిజమైన, ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/28 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :

జిల్లాలో జెడ్పీటీసీ మరియు ఎంపీపీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు నిమగ్నమై ఉండుటవలన, 29-09-2025 (సోమవారం) న జరగవలసిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడినది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు తమ వినతిపత్రాలు, దరఖాస్తులు మరియు ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కార్యాలయం ఇన్వర్డ్ విభాగంలో సమర్పించవలసిందిగా, వాటిని సంబంధిత విభాగాలకు పంపబడతాయని ఆయన సూచించారు.

## అగ్నిమాపక కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూనే గ్రూప్ 2 ఫలితాల్లో ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ గా ఎపికైనా కొత్త రాజు



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్: ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన కొత్త మొగిలి వనమాల దంపతులకు కుమారుడు కొత్త రాజు జమ్మికుంట అగ్నిమాపక శాఖలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూనే ఆదివారం రోజున విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాలలో ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కొత్త రాజు మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు నాకు సహకరించిన నా కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని విజయం నా తల్లిదండ్రులకే సొంతమన్నారు. తన లక్ష్యం ఇంతటితో చేరుకోలేదని గ్రూప్ వన్ సాధించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తానని రాజు మీడియాకు తెలిపారు

## అవధానుల దత్తయ్య మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసిన ప్రణవ్



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్:

హుజురాబాద్ పట్టణానికి చెందిన అవధానుల దత్తయ్య మరణం అత్యంత బాధాకరమని ఆయన మృతిపట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తున్నానని, దత్తయ్య తమ కుటుంబానికి అత్యంత సన్నిహితులని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తెలిపారు.

## అవదానుల దత్తయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్:

హుజరాబాద్ పట్టణానికి చెందిన అవదానుల దత్తయ్య మృతిచెందగా వారి పార్థివ దేహానికి మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మి కాంతారావు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దత్తయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆడపిల్లను పుట్టనిద్దాం ఎదగనిద్దాం......

### ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉత్సాహంగా కొనసాగుతున్న బతుకమ్మ ఉత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 28 /అక్షరం న్యూస్ : ఆడపిల్లను పొట్టనిద్దాం చదివిద్దాం ఎదగనిద్దాం అన్న నినాదంతో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ప్రధాన కూడళ్ల వద్ద అంగరంగ వైభవంగా ఉత్సాహభరిత వాతావరణంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని రాజుపేట అశోక్ నగర్ అశోక్ నగర్ కొత్త కాలనీ జగదీష్ కాలనీ రామాలయ ప్రాంతంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకి ముఖ్య అతిథులుగా హాజరైన ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీత లక్ష్మి డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆది సతీష్ బాబు లు మాట్లాడుతూ ప్రకృతి పండగ అయినా బతుకమ్మ ఉత్సవాలను ఆడబిడ్డలు తీరు ఒక పూలతో జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఆడపిల్లలపై జరుగుతున్న అఘాట్యాలను అణిచివేతను ఎదిరిస్తూ ఆనాడు బతుకమ్మ ను పేర్చి ఆడి పాడి ఆడపిల్లల ఆవశ్యకతను ఆనాడే చాటి చెప్పారని వారు గుర్తు చేశారు. కాలం ఎంత మారినా టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా ప్రకృతి పండగ అయిన బతుకమ్మను వాడవాడనా రాజకీయాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఆడపిల్లలపై జరుగుతున్న అగత్యాలకు వ్యతిరేకంగా పెరుగుతున్న వివక్షతను నిర్మూలించేందుకు ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆడపిల్లను పుట్టనిద్దాం చదివిద్దాం ఎదగనిద్దాం అన్న నినాదంతో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. బతుకమ్మ ఉత్సవ వేదికలలో ఆడపిల్లలకు ఉండే హక్కులను చట్టాలను తెలియజేస్తున్నామని అన్నారు పట్టణ వ్యాప్తంగా 20 వార్డు కమిటీల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నాగలక్ష్మి సుబ్బలక్ష్మి రాధా జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రేపటి తరాల భవిష్యత్తు కోసమే ఈ ధర్మ యుద్ధం

- అంచనాలకు మించి తరలి వచ్చిన ఆదివాసీలు.......
- పోరాటాల పురిటిగడ్డపై దద్దరిల్లిన ఆదివాసీల మహా గర్జన
- భద్రగిరి లో మూడు వైపుల నుండి సాగిన మహా ప్రదర్శన
- భద్రాద్రి చరిత్రలోనే విజయవంతమైనఅతిపెద్ద బహిరంగ సభ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 28/ అక్షరం న్యూస్ : అస్తిత్వమే కోల్పోతున్నామన్న ఆందోళనలో ఆదివాసీలు ఒకటై గర్జించారు. నిన్నటి వారసత్వ పోరాట పటిమతో రేపటి భవిష్యత్తు తరాల అస్తిత్వానికై ధర్మ యుద్ధాన్ని ప్రకటించారు. నాగరికత కు మూలాలైన మా హక్కులను చట్టాలను దొడ్డి దారిన దొంగలిస్తే చూస్తూ ఊరుకోబోమని పోరాటాల పురిటి గడ్డపై మహా గర్జన ద్వారా కుటిల రాజకీయ నేతలకు సంకేతాలు ఇచ్చారు. భద్ర గిరికి మూడు వైపుల నుండి సాగిన మహా ప్రదర్శనతో జయహెూ ఆదివాసి జై జై హెూ ఆదివాసీ నినాదాలతో మారుమోగిపోగా భద్రాద్రి క్రీడా మైదానం చరిత్రలోనే ధర్మ యుద్ధం పేరుతో అతిపెద్ద ఆదివాసిబహిరంగ సభ విజయవంతంగా నిర్వహించారు

ఆదివాసీల జాబితా నుండి లంబాడాలను తొలగించాలని ఆదివాసి చట్టాలకు రక్షణ కల్పించాలని ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ ఆదివాసి హక్కులను పరిరక్షించాలని కోరుతూ భద్రాచలం లో వివిధ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్మ యుద్ధం బహిరంగ సభలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపాత్ అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా గతంలో కాంగ్రెస్ పాలనలోనే లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని ఆ పాపాన్ని కాంగ్రెస్ పాలకులే కడిగేసుకోవాలని అప్పుడు ఎస్టీ జాబితాలో చేర్చింది కాంగ్రెస్సే కాబట్టి ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పాలకులు లంబాడలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి నిజమైన ఆదివాసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. గడిచిన 50 ఏళ్లలో ఆదివాసీ తెగలు రాజ్యాంగం కల్పించిన ఎన్నో హక్కులను అవకాశాలను కోల్పోయారని అన్నారు. ఇకనైనా పాలకులు కళ్ళు తెరిచి లంబాడాలను ఆదివాసి జాబితా నుండి తొలగించకపోతే ఆదివాసీల భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంటుందని అరుణ్ కుమార్ స్పష్టం చేశారు. నిన్నటి తరం పోరాటాల వారసత్వాన్ని కొనసాగిస్తూ రేపటి తరం భవిష్యత్తు కోసం ఈ ధర్మ యుద్ధాన్ని ప్రకటించామని లంబాడాలను ఆదివాసి జాబితా నుండి తొలగించే వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. అనంతరం మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాబూరావు మాట్లాడుతూ ఆదివాసీల నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని అతి త్వరలోనే ఆదివాసి గిరిజనులకు శుభవార్త అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా ఉపాధి అన్ని రంగాలలో నిజమైన ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇకపై రాజకీయ లబ్ధిల కోసం ఇటువంటి ఆటలు సాగనివ్వమని హెచ్చరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు పొదెం వీరయ్య రేగకాంతారావు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసి చట్టాల రక్షణ కోసం హక్కుల కోసం ఎంతటి ఉద్యమానికైనా వెనకాడేది లేదని అన్నారు. రేపటి తరాల భవిష్యత్తు కోసం ప్రారంభమైన ఈ ధర్మ యుద్ధం లంబాడాలను ఆదివాసి జాబితా నుండి తొలగించేంతవరకు ఆపేది లేదని తేల్చి చెప్పారు. ఉదయం 11 గంటల నుండి భారీగా వివిధ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పట్టణానికి చేరుకోగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి ఒక మహా ప్రదర్శన కూనవరం రోడ్డు నుండి మరో ప్రదర్శన తో పాటు బ్రిడ్జి సెంటర్ నుండి భారీ ప్రదర్శనగా కళాశాల క్రీడా మైదానానికి చేరుకోగా అంచనాలకు మించి వచ్చిన ప్రజలతో క్రీడామైదానం కిక్కిరిసిపోగా పట్టణ పురవీధులలో ఏ మూలన చూసిన జై ఆదివాసి నినాదంతో మారుమోగిపోయింది భద్రాచలం చరిత్రలోనే అతిపెద్ద ఆదివాసి బహిరంగ సభాని పలువురు అభిప్రాయపడుతున్నారు.







## ప్రభుత్వం ఉన్నది నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికే, ప్రజా సమస్యలు గుర్తించి పోరాటాల ద్వారా ప్రభుత్వానికి తెలపడానికే ప్రతిపక్ష పార్టీలు

**బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు**



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్:
రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నది నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి అని, ప్రజా సమస్యల గుర్తించి పోరాటాల ద్వారా ప్రభుత్వానికి తెలపడానికి ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూకాంగ్రెస్ నాయకులు మేడిపల్లి రవిందర్ పత్రిక ప్రకటనలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు నిధులు నేనే తెచ్చా అని చెప్పుకుంటూ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశారని తప్పుడు ఆరోపణను ఖండించిన పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు. వాట్సాప్ గ్రూపులో మేము బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతిపత్రాలు ఇచ్చామని, వాటికి స్పందన లేకపోతే మున్సిపల్ ఆఫీస్ ముట్టడి, నిరసన ర్యాలీలు నిర్వహించామని, వాటికి మున్సిపల్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారు అని, మేము చేసిన పోరాటానికి ఫలితం దక్కింది, నిధులు మంజూరు ద్వారా అని మున్సిపల్ కమిషనర్ కి, ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు అని పోస్ట్ చేస్తే దానిని పూర్తిగా చదవకుండా, అర్థం చేసుకోకుండా, ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని, మీ తాటాకు చప్పుళ్ళకు భయపడే వారు లేరని రాజు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, రాజేష్ ఠాకుర్, కైలాసకొటి గణేష్, బచ్చు శివన్న, అప్పాల రవిందర్, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజవర్గ ప్రజలందరికీ సద్దులబతుకమ్మ శుభాకాంక్షలు...

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

**పూలను,ప్రకృతిని దైవంగా భావించే గొప్ప పండుగ బతుకమ్మ.**

**మానవ జీవన విధానానికి ఈ పండుగ నిదర్శనం.**



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్:
పూలను దైవంగా భావిస్తూ ప్రకృతిని కాపాడుతూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని,ఎంగిలిపూలతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులను పూజిస్తూ జరుపుకుంటారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని ఇక్కడ జరుపుకునే బతుకమ్మ పండుగ చిన్న,పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట్లో ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## పాల్వంచ పెద్దమ్మతల్లిని దర్శించుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/28 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:
దసరా శరన్నవరాత్రి సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కు ఆలయ మర్యాదలతో పెద్దమ్మతల్లి గుడి అధికారులు స్వాగతం పలికారు. పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, డైరెక్టర్లు చీకటి. కార్తీక్,శనిగారపు.శ్రీనివాసరావు,చెవుగాని.పాపారావు,భుక్యా.గిరిప్రసాద్ లతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరున్న కనకదుర్గమ్మ అమ్మవారిని దసరా శరన్నవరాత్రి సందర్భంగా దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నాగా సీతారాములు అన్నారు. కనకదుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని, తండోపతండాలుగా అమ్మవారి ఆశీర్వాదం కోసం కఠోర దీక్షతో భక్తులు తరలివస్తున్నారని అన్నారు. అమ్మవారి దృష్టిలో అందరూ ఒక్కటేనని చెప్పుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలి కోరుకున్నారు. దసరా సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పాలకమండలి, ఆలయ సిబ్బంది, అధికార యంత్రాంగంపై ప్రసంశలు కురిపించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు మంచి ఏర్పాట్లు చేశారని, సామాన్య భక్తులు కూడా అమ్మవారిని సజావుగా దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఆయన వెంట ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ జయప్రకాశ్, రవికాంత్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అశోక్, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 28 /అక్షరం న్యూస్ : భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ కి భద్రాచలం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాళ్లూరు చిట్టిబాబు సి ఐ కి హిందూపూర్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రెడ్డిపాలెం చెందిన బిజ్జం వెంకటేశ్వర రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ సందర్భంగా బాలకృష్ణ ని కాల్చి వేయాలని కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అతనిపై విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ దరఖాస్త లో కోరారు. తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంటు ఉపాధ్యక్షులు కొడాలిశ్రీనివాసన్ సొసైటీ అధ్యక్షులు అభినేని శ్రీనివాసరావు భద్రాచల పట్టణం అధ్యక్షులు తాళ్లూరు చిట్టిబాబు నూతలపాటి దాసయ్య అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు..

## కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**అన్న ప్రసాదానికి సహకరించిన దాతలు సన్మానించిన కౌండిన్య యూత్ సభ్యులు.**



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 28/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలోని కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో 29వ వార్డులో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రుల భాగంగా మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ మహా అన్నప్రసాదనికి సహకరించిన దాతలు కీర్తిశేషులు బుర్ర కనుకయ్య గౌడ్ లక్ష్మీ కుటుంబ సభ్యులు, ఆరెల్లి రాజేశం గౌడ్ మల్లీశ్వరి కుటుంబ సభ్యులను కౌండిన్య యూత్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌండిన్య యూత్ నాయకులు, యూత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సంకల్పానికీ, విధికీ మధ్య పోరాటం



సుధీర్‌బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సూపర్ నాచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ పాన్ ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తురు. పౌరాణిక ఇతివృత్తాలతో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఈ సినిమా అందివ్వబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. రీసెంట్‌గా విడుదల చేసిన 'సోల్ ఆఫ్ జటాధర'కి మంచి స్పందన వచ్చిందని మేకర్స్ చెబుతున్నారు. విజయదశమి కానుకగా అక్టోబర్ 1న ఈ సినిమా నుంచి 'ధన పిశాచి..' సాంగ్‌ని విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు.
మంచికీ చెడుకీ, వెలుగుకీ చీకటికీ, మానవ సంకల్పానికీ, విధికీ మధ్య జరిగే పోరాటాన్ని ఈ చిత్రం చూ పించబోతున్నదని మేకర్స్ తెలిపారు. దివ్య ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇంద్రకృష్ణ, రవిప్రకాశ్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి ఉమేష్‌కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్వాల్, నిఖిల్ నందా నిర్మాతలు.

## నాని సినిమాలో విలన్‌గా?



'ఓజీ'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు సుజిత్ తన తర్వాత సినిమా విషయంలోనూ భారీగానే ముందుకెళ్తున్నారు. నెక్ట్స్ ఆయన నానీతో సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను కూడా పాన్ ఇండియా స్థాయిలోనే తెరకెక్కించనున్నారు సుజిత్. అందులో భాగంగా మలయాళ అగ్ర హీరో పృధ్వీరాజ్ సుకుమారన్‌ని ఇందులో విలన్‌గా తీసుకున్నారని వినికిడి. ఇప్పటికే పృధ్వీరాజ్‌కు కథ కూడా వినిపించారట. ప్రస్తుతం మహశ్, రాజమౌళిల '%ూవీదీ% 29'లో విలన్‌గా నటిస్తున్నారు పృధ్వీరాజ్. ఇప్పుడు క్యారెక్టర్ నచ్చడంతో నానీ సినిమాలోనూ విలన్‌గా నటించేందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట.

## ముద్దులకు వెయ్యి రూపాయలు



'నేపథ్యం ఉన్నంత మాత్రాన ఇండస్ట్రీలో రాణిస్తారని అనుకోవడం తప్పు. నాకు బ్యాక్‌గ్రౌండ్ ఉన్నా అవకాశాలు మాత్రం తేలిగ్గా రాలేదు. చాలా కష్టపడ్డాను.' అంటూ గతాన్ని గుర్తు చేసుకున్నారు నటుడు సైఫ్ అలీఖాన్. ఇటీవల ఓ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించి, ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు సైఫ్. 'నేను హీరో అవుదామని ఇండస్ట్రీకి వచ్చాను. కానీ నాకు అవకాశాలు రాలేదు. దాంతో సెకండ్, థార్డ్ లీడ్ క్యారెక్టర్లు కూడా చేశాను. ఒకానొక దశలో పాత్రలకోసం యాచించాల్సి వచ్చింది.' అన్నారు సైఫ్. ఈ సందర్భంగా తన కెరీర్‌లో ఎదురైన ఓ వింత అనుభవం గురించి ఆయన చెబుతూ 'అవకాశాల్లేక స్టూడియోల చుట్టూ తిరుగుతున్న రోజుల్లో ఓ మహిళా నిర్మాత నాకు ఖర్చుల కోసం డబ్బులు ఇచ్చేది. అయితే ఆ డబ్బు ఇవ్వడానికి ఆమె ఓ కండీషన్ పెట్టింది. తన బుగ్గపై ముద్దు పెడితేనే డబ్బులు ఇస్తాననేది. నేను పది ముద్దులు పెట్టి, వారానికి వెయ్యి రూపాయలు తీసుకునేవాడ్ని.' అంటూ నవ్వేశారు సైఫ్ అలీఖాన్.

# బీసీసీఐ అధ్యక్షుడిగా మిథున్ మన్హాస్..

### అభినందనలు తెలిపిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్..



బీసీసీఐ అధ్యక్షుడిగా మాజీ ఐపీఎల్ ఆటగాడు, మాజీ జమ్మూ కశ్మీర్ క్రికెటర్ మిథున్ మన్హాస్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు తెలిపారు. రోజర్ బిన్నీ గత నెలలో బీసీసీఐ చైర్మన్ పదవి నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కేంద్రమంత్రి స్పందిస్తూ.. జమ్ము కశ్మీర్ నుంచి ఓ ఆటగాడు ఈ పదవికి ఎన్నికవడం ఇదే తొలిసారని.. ఓ చారిత్రాత్మక క్షణాలని పేర్కొన్నారు. మిథున్ మన్హాస్‌ను బీసీసీఐ కొత్త అధ్యక్షుడిగా అధికారికంగా ప్రకటించారని.. ఇది జమ్ము కశ్మీర్‌లో మారుమూల జిల్లాల్లో ఒకటైన దోడాకు ఎంతటి కీలకమైన విజయమో వర్ణించడం కష్టమన్నారు. ఈ జిల్లా కూడా తనకు జన్మస్థలమన్నారు. కొన్ని గంటల వ్యవధిలో రెండు కీలక వార్తలు వచ్చాయని.. తొలుత శీతల్ దేవి ప్రపంచ పారా ఆర్చర్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిందని.. ఆ తర్వాత బీసీసీఐ అధ్యక్షుడిగా మిథున్ ఎంపికయ్యారంటూ హర్షం వ్యక్తం చేశారు. 45 సంవత్సరాల మిథున్ మన్హాస్ చాలా సంవత్సరాల క్రికెట్ ఆడాడు. దేశీయ క్రికెట్‌లో ఢిల్లీ జట్టు తరపున క్రికెట్ ఆడాడు. 157 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు, 130 లిస్ట్-ఏ మ్యాచ్‌లు, 91 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. మిథున్ ఫస్ట్‌క్లాస్ క్రికెటర్‌లో 9714 పరుగులు చేశాడు. కానీ, భారత జట్టు తరపున ఆడే అవకాశం మాత్రం దక్కలేదు. ఐపీఎల్‌లో మూడు ఫ్రాంచైజీలకు ఆడాడు. ఢిల్లీ డేర్ డేవిల్స్, పుణే వారియర్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరపున మ్యాచులు ఆడాడు. ఇటీవల జమ్ము కశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ (%జీఖజూా%)లో పని చేశాడు. గతంలో దులీప్ ట్రోఫీకి నార్త్ జోన్ కన్వీనర్‌గా పనిచేశాడు. ఐపీఎల్ జట్టు గుజరాత్ టైటాన్స్ జట్టు సహాయక సిబ్బందిలో భాగమయ్యాడు. తాజాగా రోజర్ బిన్నీ స్థానంలో మన్హాస్ బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. బీసీసీఐ ఆఫీస్ బేరర్‌కు గరిష్ట వయోపరిమితిని 70 సంవత్సరాలుగా నిర్ణయించిన నేపథ్యంలో బిన్నీ పదవీ విరమణ చేయాల్సి వచ్చింది. అయితే, బీసీసీఐ అధ్యక్షుడి రేసులో మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్, రఘురామ్ భట్ పేర్లు సైతం వినిపించాయి. అయితే, చివరికి మన్హాస్‌కు అవకాశం దక్కింది. కొత్త కమిటీని బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో (%ూా+వీ%) కొత్త అధ్యక్షుడిని నిర్ణయించారు. ఏజీఎంలో మహిళా సెలక్షన్ కమిటీ చైర్‌పర్సన్‌గా అమిత శర్మ పేరును ఖరారు చేశారు. ఆమె నీతు డేవిడ్ స్థానంలో బాధ్యతలు చేపడుతారు. 116 వన్డేలు ఆడిన భారత మాజీ ఫాస్ట్ బౌలర్ అమిత శర్మతో పాటు శ్యామా డే, జయ శర్మ, స్రవంతి నాయుడు ప్యానెల్‌లో సభ్యులుగా ఉంటారు. సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు భారతదేశం, శ్రీలంకలో జరగనున్న మహిళల ప్రపంచ కప్ తర్వాత పదవీకాలం మొదలవనున్నది.

# కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలే..

### మిథాలీ, అంజుమ్ చోప్రాకు ఛాన్స్



మహిళల వన్డే ప్రపంచ కప్ పోటీలకు కౌంట్‌డౌన్ మొదలైంది. మరో రెండు రోజుల్లో అహ్మదాబాద్ స్టేడియం వేదికగా మెగా టోర్నీ ప్రారంభం కానుంది. మహిళా సాధికారితను చాటేలా ఈ ప్రపంచకప్‌ను నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి భావిస్తోంది. అందుకే.. ఇప్పటికే పూర్తిగా మహిళా అంపైర్లు, రిఫరీలతో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. ఇప్పుడు కామెంటటేర్స్‌గానూ అతివలకే పెద్ద పీట వేసింది ఐసీసీ. భారత వెటరన్ మిథాలీ రాజ్‌తో పాటు పలువురు మాజీ క్రికెటర్లు తమదైన వ్యాఖ్యానంతో అభిమానులను అలరించనున్నారు.
భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలతో మహిళా క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలపెట్టింది ఐసీసీ. విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీని భారీగా పెంచడమే కాకుండా పూర్తిగా మహిళా బృందంతో కూడిన అంపైర్లు, రిఫరీలను ఎంపికచేసింది. ఇక కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఈసారి మెగా టోర్నీ మ్యాచ్‌ల సందర్భంగా మాజీ క్రికెటర్లు తమదైన విశ్లేషణతో సందడి చేయనున్నారు. ఇందులో టీమిండియా మాజీలు మిథాలీ రాజ్, సనా మిర్, అంజుమ్ చోప్రా (%ూాఅంబఎ జష్ట్రశీజూాత్తీు%)లకు చోటు దక్కింది. వరల్డ్ కప్ విజేతలైన మెల్ జోన్స్, ఇషా గుహ, స్టాసీ అన్ కింగ్, జులియా ప్రైస్‌కూడా కామెంటరీ ప్యానెల్‌లో ఉన్నారు.

# ఇల్లందకుంటలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం

### 30కోట్ల లోన్ బడ్జెట్ పై నూర్ భాషా దూదేకుల సంఘం సంబరాలు





కరీంనగర్/ఇల్లందకుంట/,సెప్టెంబర్28/అక్షరం న్యూస్:
ఇల్లందకుంట మండల కేంద్రంలో నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు ఎండి రఫీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం నిర్వహించారు. నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు రఫీ మాట్లాడుతూ... 75 ఏళ్ళలో నూర్ భాషా దూదేకుల కులస్తుల అభివృద్ధి కోసం ఎన్ని ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు మారిన ఎవరు ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని మొదటిసారి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 30కోట్ల లోన్ బడ్జెట్ కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులకు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు.. మైనార్టీ ముస్లింలలో నూర్ భాషా దూదేకుల కులంలో అభివృద్ధికి నోచుకోక బేకరీలలో, సైకిల్ షాపులలో, పరుపులు కుట్టు కుంటూ, బ్యాండ్ మేళం వాయించు కుంటు తమ జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి తమ కుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ఆర్థిక ఎదుగుదలకు కృషిచేసిన ముఖ్యమంత్రి కి ఇతర మంత్రులకు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా నూర్ భాషా దూదేకుల కులస్తులకు ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించి ఆర్థిక ఎదుగుదలకు సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ పెద్ది కుమార్ హాజరై మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ని ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనాలు ఎలక్ట్రికల్ స్కూటీలు వితంతువులకు ఒంటరి మహిళలకు లోన్ సౌకర్యాన్ని కల్పిస్తూ బాసటగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట కభారస్థాన్ అధ్యక్షుడు హుస్సేన్, నూర్ బాషా దూదేకుల కుల సంఘ రాష్ట్ర నాయకులు అన్వర్ బాబు, లాల్ మమ్మద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అగ్ర్ పాషా, సిరిసేడు మైనార్టీ సెల్ అధ్యక్షుడు గపూర్, అక్బర్,అబ్బాస్,అలి, అబ్దుల్ గని, సర్దర్,కలిల్, హకీమ్ పాషా,మాంసబ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే వినోదం




పాడిల్ బాల్ గేమ్ అంటే అలియాభట్‌కు చాలా ఇష్టం. ఆమె క్రమం తప్పకుండా రోజూ ఈ గేమ్ ఆడతారు. ఇటీవల ఆ గేమ్ ఆడి ఇంటికి వస్తున్న సమయంలో కొందరు ఫొటోగ్రాఫర్లు ఆమెను ఫొటోలు తీయబోగా అలియా అసహనానికి లోనైన విషయం తెలిసిందే. అయితే.. రీసెంట్‌గా తాను పాడిల్ బాల్ గేమ్ ఆడుతూ ఉన్న వీడియోను అలియా తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. క్రీడాకారిణిగా కూడా సూపర్ అనిపించేలా అలియా ఈ గేమ్ ఆడటం ఈ వీడియోలో చూ డొచ్చు. 'జీవితంలో అనుకున్నవన్నీ సాధించాలంటే కావాల్సింది ఆరోగ్యం. ఆరోగ్యానికి కావాల్సింది వ్యాయామం. ఆ వ్యాయామంలోనే వినోదాన్ని వెతుక్కుంటాన్నేను. అదే పాడిల్ బాల్ గేమ్. ఈ ఆట నాకెంతో ఇష్టం. ఒక తల్లిగా, ఒక నటిగా, ఒక వ్యాపారవేత్తగా విజయవంతంగా ముందుకెళ్తున్నానంటే కారణం ఈ గేమ్..' అంటూ ఈ వీడియోతోపాటు పేర్కొన్నారు అలియా. ఈ వీడియో చూసిన వారంతా అలియాను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

## విజయ్ సేతుపతితో పూరీ స్లమ్‌డాగ్



తమిళ అగ్ర నటుడు విజయ్ సేతుపతి ప్రధాన పాత్రధారిగా పూరీ జగన్నాథ్ ఓ చిత్రాన్ని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో విజయ్ సేతుపతి యాచకునిగా నటిస్తున్నాడని సమాచారం. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాకు బెగ్గర్, భవతీ బిక్షాందేహి టైటిల్స్ మొదట్లో అనుకున్నారు. అయితే.. తాజాగా ఈ సినిమాకు. 'స్లమ్‌డాగ్' అనే పేరును పూరీ ఖరారు చేశారు. ఇదో భిన్నమైన కథాంశమని, తన డైరెక్షన్‌తో హీరోయిజానికి కొత్త నిర్వచనం చెప్పిన పూరీ, నటనలో కొత్త ఒరవడి సృష్టించిన విజయ్ సేతుపతి కలయికలో వస్తున్న ఈ చిత్రం నిజంగా విలక్షణమేనని చిత్రబృందం చెబుతున్నది. పూరీ బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను చెన్నైలో విడుదల చేయాలనుకున్నారు. విజయ్ ఎలక్షన్ ప్రచారంలో జరిగిన దుర్ఘటన దృష్ట్యా ఈ వేడుకను వాయిదా వేశారు. త్వరలోనే టైటిల్‌ను అధికారికంగా ప్రకటిస్తారు.

## రాజాసాబ్ మాయాజాలం



అగ్ర కథానాయకుడు ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ రొమాంటిక్ కామెడీ హారర్ మూవీ 'ది రాజాసాబ్'. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టిజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ కలిసి నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌ని వేగవంతం చేశారు. ఇందులో భాగంగా నేటి సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. ప్రభాస్ అభిమానులతోపాటు మూవీ లవర్స్ అందరూ అనందించేలా ఈ ట్రైలర్ ఉండబోతున్నదని వారు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో ప్రభాస్, సంజయ్‌దత్ కాంబో స్టిల్ ఆసక్తికరంగా ఉంది. 'కామెడీ హారర్ జానర్‌లో ప్రభాస్ నటించడం ఇదే ప్రథమం. దర్శకుడు మారుతి తనదైన శైలిలో జనరంజకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఎవర్‌గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది.' అని మేకర్స్ తెలిపారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ పళని, సంగీతం: తమన్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల.

# సర్‌ప్రైజ్‌లు ముందున్నాయ్..



'ఒకే పని సెసేనాకి.. ఒకే నాగ బతికేనాకి.. ఇంత పెద్ద బతుకెందుకు? ఏదైనా ఈ నేల మీద ఉన్నప్పుడే సేసెయ్యాల.. పుడతామాయేటి మళ్లీ?!' ఈ సంభాషణతో కూడిన 'పెద్ది' ప్రచారచిత్రం కొన్ని రోజుల కిందట విడుదలై సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. 'పెద్ది' సినిమా కోసం దర్శకుడు బుచ్చిబాబు సాన ప్రాణం పెట్టేస్తున్నాడని ప్రచార చిత్రాలే చెప్పేస్తున్నాయి. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ కథతో ఈ సినిమా రానుంది. ఈ సినిమా కోసం రామ్‌చరణ్ అభిమానులే కాదు, సగటు సినీ ప్రేమికులంతా ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న 'పెద్ది' విడుదల కానుంది. ఇదిలావుంటే.. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి రామ్‌చరణ్ 18ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన శుభాకాంక్షలు చెబుతూ 'పెద్ది' టీమ్ స్పెషల్ పోస్టర్‌ని విడుదల చేసింది. 'మా 'పెద్ది' 18ఏళ్ల కెరీర్‌ను పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషం. తెరపై ఘనమైన వారసత్వాన్ని కొనసాగిస్తూ, బయట ఎంతో వినయ విధేయతలు కలిగి ఉండటమే కాకుండా, తనకంటూ ఓ ప్రత్యేకమైన పంథాను ఏర్పాటు చేసుకున్నాడు. మాకెన్నో అద్భుతమైన ఉత్సాహాన్ని కలిగించే సందర్భాలను ఇచ్చాడు. 'పెద్ది' నుంచి చాలా పెద్ద సర్‌ప్రైజ్‌లు మొదలుకాబోతున్నాయి.. వెయిట్ అండ్ సీ..' అని పోస్టర్‌తోపాటు మేకర్స్ పేర్కొన్నారు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, నిర్మాత: వెంకటసతీశ్ కిలారు, నిర్మాణం: వృద్ధి సినిమాస్.

# ఇంకా కోలుకోని పవన్ కళ్యాణ్..

### అసలు ఆయన ఆరోగ్య సమస్య ఏంటి?



రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం సినిమాలు, రాజకీయాల్లో సమాంతరంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వేగంగా పరుగులు పెడుతున్నారు. కానీ ఈ వేగమే ఆయన ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందన్న వార్తలు అ బి వ ా న ు ల న ు కలవరపెడుతున్నాయి. తాజాగా విడుదలైన 'ఓజీ' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో వర్షంలో తడిసిన పవన్ కళ్యాణ్ అప్పటి నుంచి వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నట్లు సమాచారం. ఈ కారణంగానే సినిమా ప్రమోషన్స్, ఆ తర్వాత ఇతర కార్యక్రమాల్లో ఆయన కనిపించకపోవడంపై పలు ఊహాగానాలు వెల్లువెత్తాయి. గతంలోనూ ఇలాగే ఆయన వైరల్ ఫీవర్‌కి గురయ్యారు. పవన్ కళ్యాణ్ గతంలో కమిటైన 'హరిహర వీరమల్లు' సినిమాను పూర్తిచేసి విడుదల చేశారు. అదే సమయంలో 'ఓజీ' సినిమాను పూర్తిచేసి సెప్టెంబర్‌లో రిలీజ్ చేశారు. అభిమానులకు ఫుల్ మాస్ ఫీస్ట్‌గా మిగిలిన ఈ మూవీకి మంచి స్పందన లభించింది. ప్రస్తుతం 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం సెట్స్‌పై ఉంది. ఈ సినిమాతో తాత్కాలికంగా సినిమాలకు విరామం ఇవ్వాలని భావిస్తున్నట్లు టాలీవుడ్ వర్గాల సమాచారం. జనసేన పార్టీ అధ్యక్షుడిగా గతంలోనే రాజకీయ రంగ ప్రవేశం చేసిన పవన్, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్ర పాలనలో కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రజల సమస్యలపై అపారమైన శ్రద్ధ, వ్యవస్థలపై పట్టు సాధించేందుకు రోజుకి 18 గంటలపాటు పని చేస్తున్నారట. ఈ కారణం వలన ఆయనకు శారీరకంగా కొంత ఒత్తిడి ఏర్పడుతోంది.

తన డెడికేషన్‌కి ఫ్యాన్స్ ఫిదా అయినా, ఆయన ఆరోగ్యంపై మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏం చేసినా, ఎంత బిజీగా ఉన్నా ఆరోగ్యం ముఖ్యం అన్నది పవన్ కళ్యాణ్‌కు మరింతగా గుర్తు చేయాలి అంటూ సోషల్ మీడియాలో అభిమానులు స్పందిస్తున్నారు. ఇక ఫ్యూచర్ ప్లాన్ చూస్తే.. సినీ ప్రాజెక్టులు పూర్తిచేయగానే, పవన్ రాజకీయాలకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. "ప్రజల శ్రేయస్సే ప్రధానం, సినిమాలు తర్వాత" అన్న అభిప్రాయంతో ఆయన ముందుకు సాగుతున్నారు. సినిమాల్లో స్టార్ హీరోగా, రాజకీయాల్లో ప్రజానాయకుడిగా రెండు రంగాల్లోనూ పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారు. అయితే, అభిమానుల అభిమానం, ప్రజల ఆశలన్నీ నెరవేర్చాలంటే ఆరోగ్యంగా ఉండడం అత్యవసరం. సినిమా, పాలిటిక్స్ రెండింటినీ సమర్థవంతంగా నడిపించడంలోనూ విశ్రాంతి, ఆరోగ్యం కూడా ఇన్నర్ పార్ట్ కావాల్సిందే.

# కాంతార చాప్టర్ 1 ఓ మహాయజ్ఞం

'నా మూడేళ్ల వయసులో మా అమ్మమ్మ నన్ను కూర్చోబెట్టి తన ఊరు కుందాపురాకు చెందిన కథలు చెప్పేది. ఆ కథలు వింటూ ఇవి నిజంగా జరిగిన కథలేనా అనిపించేది. చాలా నచ్చేవి కూడా. ఈ గుళిగా అంటే ఏంటి? ఈ పింజర్లేంటి? ఒక్కసారి వెళ్లి చూడాలి అనుకునేవాడ్ని. నేను విన్న ఆ కథల గురించి ఒక దర్శకుడు సినిమా తీస్తాడని అనుకోలేదు. ఆ వ్యక్తే నా సోదరుడు రిషబ్ శెట్టి. తెరపై ఆ కథను తొలిసారి చూసినప్పుడు మాట్లాడలేకపోయా. ఈ కథ తెలిసిన నేనే అలా అయిపోతే.. తెలియని జనం ఎంత సంభ్రమకు లోనై ఉంటారు! అదే 'కాంతార'. సినిమాకు చెందిన 24శాఖలపై పట్టున్న అద్భుత కళాకారుడు రిషబ్‌శెట్టి. 'కాంతార చాప్టర్ 1' సామాన్యమైన సినిమా కాదు. దీనికోసం ఆయన ఓ యజ్ఞమే చేశారు. ఇదొక అద్భుతమైన కల. తన భార్య ప్రగతిగారి సహకారం వల్లే ఆయనకు ఇది సాకారమైంది. ఈ సినిమా మనందర్నీ రంజింపజేస్తుందని, బ్లాక్‌బస్టర్‌గా చరిత్ర సృష్టిస్తుందని దేవుడ్ని కోరుకుంటున్నా.'అని ఎన్టీఆర్ అన్నారు. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో నటించిన డివోషనల్ యాక్షన్ థ్రిల్లర్ 'కాంతార చాప్టర్ 1'. బ్లాక్‌బస్టర్ 'కాంతార'కు ఈ సినిమా ప్రీక్వెల్. హొంబలే ఫిల్మ్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కి అతిథిగా విచ్చేసిన ఎన్టీఆర్ పై విధంగా



స్పందించారు. రిషబ్‌శెట్టి మాట్లాడుతూ 'మీ ప్రేమకీ, మీ సహకారానికీ థ్యాంక్స్. పక్క రాష్ట్రం వాడినైనా సొంత మనిషిగా ప్రేమను పంచుతున్న మీ రుణం తీర్చుకోలేను.' అన్నారు. ఇంకా ప్రగతి శెట్టి, కథానాయిక రుక్మిణి వసంత్, నిర్మాత రవిశంకర్, రాంబాబు గోసాల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఇక బాబాయ్‌తో.. కొరటాల శివ-బాలకృష్ణ కాంబో ఆన్ ది వే..!

ఎ బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో ఫుల్ జోష్ మీదున్నాడు టాలీవుడ్ యాక్టర్ నందమూరి బాలకృష్ణ. ప్రస్తుతం అఖండ 2లో నటిస్తుండగా.. డిసెంబర్ 5న ఈ మూవీ విడుదల కానుంది. దీంతోపాటు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో హిస్టారికల్ యాక్షన్ ఫిలింను ప్రకటించాడు. కాగా ఇప్పుడు బాలయ్యకు సంబంధించిన మరో ఆసక్తికర వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. మిర్చి, శ్రీమంతుడు, జనతా గ్యారేజ్, దేవర సినిమాలతో ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు డైరెక్టర్ కొరటాల శివ. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ నెక్ట్స్ బాలయ్యతో ఓ సినిమాను లైన్‌లో పెట్టబోతున్నాడన్న వార్త నెట్టింట మార్మోగుతుంది. జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్‌నీల్‌తో చేస్తున్న డ్రాగన్‌తో బిజీగా ఉన్న నేపథ్యంలో మరోవైపు కొరటాల దర్శకత్వంలో టైటిల్ రోల్‌లో నటిస్తోన్న సీక్వెల్ దేవర 2 ఆలస్యమవుతోంది. ఈ నేపథ్యంలో కొరటాల శివ కొత్త స్క్రిప్ట్‌లను రెడీ చేసే పనిలో ఉన్నాడట. బాలకృష్ణ కోసం ప్రత్యేకించి ఓ సినిమా కూడా ప్లాన్ చేస్తున్నాడని వార్తలు ఇప్పుడు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. ఈ మూవీ బాలకృష్ణకు సరిగ్గా సూటయ్యేలా ఉండబోతుందని నెట్టింట జోరుగా చర్చ నడుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే బాలకృష్ణ, కొరటాల శివ కాంబోలో రాబోతున్న తొలి సినిమా కానుంది. బాలయ్య నటించిన సింహా సినిమాకు కొరటాల శివ డైలాగ్స్ అందించినప్పటికీ డైరెక్టర్ బోయపాటి శ్రీను ఆ క్రెడిట్ ఇవ్వలేదని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొరటాల బాలకృష్ణ మధ్య చర్చలు నడుస్తోంది. మరి రాబోయే రోజుల్లో ఈ సినిమాపై ఏమైనా స్పష్టత వస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్, అభిమానులు. అప్పుడు అబ్బాయి తారక్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన కొరటాల ఇక ఇప్పుడు బాబాయితో కలిసి ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తాడనేది ఆసక్తికరంగా మారింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609